నిర్వాహకులను చూపుతున్న డీఎస్పీ

వ్యభిచార గృహం నిర్వాహకుల అరెస్టు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నగరంలో జయలక్ష్మి నగర్‌లో వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను పలువురు విటులను అరెస్టు చేశామని కర్నూలు డిఎస్‌పి కెవి.మహేష్ అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగవ పట్టణ సిఐ శంకరయ్యకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం సుమారు ఐదున్నర గంటలకు కర్నూలు నగరంలోని సంతోష్ నగర్ సమీపంలో ఉన్న విజయలక్ష్మి నగర్ లో రాజశేఖర్ రెడ్డి ఇంటి పక్కన వ్యభిచారం నిర్వహిస్తున్నారని తెలిసి ఎస్‌ఐ మోహన్ కిషోర్ రెడ్డి . సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారన్నారు. ఈ దాడిలో నాగ శ్రీనివాసులు, ఆరెపోగు శేఖర్, నారాయణ శెట్టి, బలిజ జయమ్మ, శాంతి అనే నిర్వాహకులను పట్టుకున్నారు. వీరితోపాటు వీటిలో చిన్న మాదిరి లక్ష్మీకాంతరెడ్డి, తెలుగు హనుమంతు, బోయ మనోజు, వంశీవృష్ణ, జయరామిరెడ్డి, ఉన్నారు. వారి వద్ద నుంచి ఆరు సెల్‌ఫోన్లు , 19 నిరోద్ కండోమ్ ప్యాకెట్లు, నగదు రూ.11300ను స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన ఐదుగురు నిర్వాహకులను తదుపరి చర్య నిమిత్తం రిమాండుకు పంపామన్నారు. మరిన్ని వివరాలు తదుపరి విచారణలో తెలుస్తాయన్నారు.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో

రాష్ట్రానికి అన్యాయం...

- సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం చేశారని సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు నరసింహులు సి. హెచ్.సాయిబాబా పార్టీ నగర కార్యదర్శి టి. రాముడు విమర్శించారు. శనివారం కొత్త బస్టాండ్ సుందరయ్య జంక్షన్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ ధర్నా అనంతరం సిఐటియు అధ్యక్షులు ఆర్.నరసింహులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రతి రంగంలో తీవ్ర అన్యాయం చేశారన్నారు. ప్రత్యేక హోదా వెనుక వెనుకబడిన జిల్లాల ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం నిధుల కేటాయింపులో రాష్ట్రానికి మొండి చేయి చూపించారని విమర్శించారు. రాష్ట్రానికి ఒక కొత్త ప్రాజెక్టు కూడా రాలేదని అన్నారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్నా రాష్ట్రంలోని అధికార పార్టీ ముఖ్యమంత్రి జగన్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు మరో రాజకీయ పార్టీగా అవతారమెత్తిన పవన్ గాని మోడీ ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలపై నోరు మెదపకుండా కేంద్రానికి వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. రైల్వే బడ్జెట్ లో కూడా రాష్ట్రానికి ఐదేళ్లుగా తీవ్ర అన్యాయం చేశారన్నారు. విశాఖ రైల్వే జోన్‌కు నిధులు కేటాయించకపోవడం చాలా అన్యాయం అన్నారు. మన రాష్ట్రంలో అనేక రైల్వే లైన్లు పెండింగు ఉన్న వాటి కూడా నిధులు కేటాయించకపోవడం రాష్ట్ర ప్రజానీకానికి చాలా నష్టం జరిగిందని అన్నారు. ఈ బడ్జెట్‌లో ఆహార సబ్సిడీ మీద కోత, ఉపాధి హామీ పథకంలో భారీ కోతలు విధించడంతో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత ప్రజలు వలస బాట పట్టాల్సి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని రాజకీయ పార్టీల లొంగుబాటు తనం వల్ల కేంద్రం మన రాష్ట్రానికి నిధులు కేటాయించడం లేదని అన్నారు. ఇది మన రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిందని అన్నారు. వత్తిదారుల సంఘం నాయకులు గురుశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకట్రాముడు, సిఐటి యు జిల్లా నాయకులు ఎం. గోపాల్, కే .ప్రభాకర్, కె. సుధాకరప్ప, జి .ఏసు. డివైయఫ్ ఐ నగర కార్యదర్శి ఉశేన్ బాషా,ఆటో నాయకులు ఎస్ .వలి ,యం.జమ్మన్న పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

నష్టాల మిరప

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

మిరప రైతులు నష్టాల్లో మునిగి పోయారు. ఖరీఫ్ సీజన్‌లో ఎంతో ఆశతో కౌలు రైతులు, రైతులు మిరప పంట సాగు చేశారు. అధిక వర్షాలు, తామర పురుగు వల్ల దెబ్బతిని పూర్తిగా మిరప పంట చెడిపోయింది. ఎకరాకు 20 క్వింటాలు దిగుబడి రావాల్సి ఉండగా కనీసం 2 క్వింటాళ్లు కూడా దిగుబడి రావడం లేదు. ఎకరాకు రూ.లక్షకు పైగా పెట్టుబడి పెట్టిన కూలీల ఖర్చులు కూడా చేతికి రావడం లేదు. 140 రోజులు పెంచిన పంటను కళ్లెదుటే ఎండిపోవడంతో ట్రాక్టర్ ట్రిల్లర్‌తో దున్నివేస్తున్నారు. ఎంతో ఆశతో సాగు చేస్తే మిరప పంట నష్టాలు తెచ్చిపెట్టిందని అంటున్నారు. మిర్చి పంటలు చేతికి అందకపోవడంతో రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోయారు. ఆదిలో నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతులకు ఆ తర్వాత పంట దిగుబడి కూడా పూర్తిగా తగ్గిపోయింది. ఇదే సమయంలో ధరలు పడిపోవడంతో రైతులు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. మరోవైపు బ్యాంకులు సైతం రుణాలు కట్టాలంటూ రైతులపై ఒత్తిడి పెంచుతున్నాయి. పరిస్థితి ఇలాగే ఉంటే ఈ ఆత్మహత్యలు మరింతగా పెరిగే అవకాశం ఉందని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వం మిరప రైతులను ఆదుకునే ప్రయత్నం చేయకుండా సమస్యను కేంద్ర ప్రభుత్వంపైకి నెట్టే ప్రయత్నం చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మొండి చేయి : కేంద్ర బడ్జెట్ జిల్లాకు మొండిచేయి చూపించింది. జిల్లా ప్రాజెక్టుల ప్రస్తావన ఎక్కడా కనిపించలేదు. జిల్లాకు కేటాయింపులు శూన్యంగానే కనిపించాయి. రైల్వే జడ్జెట్‌లోనూ జిల్లాకు కేటాయింపులు దక్కలేదు. జిల్లాలోని పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల కేటాయింపుల అతీ గతీ లేదు. రంగాల వారీగా పద్దులు ప్రకటించడం మినహా స్పష్టత కరువైంది. కర్నూలు సమీపంలో ఏర్పాటు చేయనున్న రైల్వే కోచ్ తయారీ ఫ్యాక్టరీకి కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు శూన్యమే. కర్నూలు జిల్లాలోని ఐఐఐటి డిఎంను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్ర బడ్జెట్‌లో పేర్కొన్నా నిధుల కేటాయింపుల విషయంలో స్పష్టత కొరవడింది. ఆ సంస్థ స్థాపించినప్పటి నుంచి కేంద్ర బడ్జెట్‌లో ఇదే మాట చెబుతున్నా అభివృద్ధికి నిధులు మాత్రం కేటాయించడం లేదు. బడ్జెట్‌లో ఉపాధి హామీకి నిధులు తగ్గించడాన్ని నిరసిస్తూ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలోనూ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

అవీ..ఇవీ..అన్నీ

మిరప రైతులను ఆదుకోవాలని ఆదోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సభలు, సమావేశాలపై ఆంక్షలు విధించే జిఒ1ను రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. జగనన్న చేదోడు లబ్ధిదారులకు ఆ మొత్తాన్ని ఖాతాలో జమ చేశారు.

కలెక్టర్ సార్..

మా భూమి మాకు ఇప్పించండి

- కలెక్టర్‌కు మాల నారాయణ కుటుంబం వినతి

ప్రజాశక్తి- పత్తికొండ

పత్తికొండ మండలం హోసూరు గ్రామానికి చెందిన మాల నారాయణ కుటుంబం పత్తికొండ మండలం చిన్న హుల్తి గ్రామంలో సర్వేనెంబర్ 150 /3లో 5.05 ఎకరాల భూమిని వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. గత నెల 6న మాల నారాయణ సాగు చేస్తున్న భూమిని కొందరు దుండగులు పంట పొలాన్ని ట్రాక్టర్‌తో దున్ని ఆ కుటుంబం పై దాడి చేశారని కలెక్టర్ కోటేశ్వరరావుకు బాధితులు శనివారం విన్నవించుకున్నారు. ఆ కుటుంబం పలుమార్లు ఆర్‌డిఒ రెవిన్యూ తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా మమ్మల్ని పట్టించుకున్న పాపాన పోలేదని కలెక్టర్ ముందు కన్నీరు మున్నీరయ్యారు. ఆర్‌డిఒ తహశీల్దార్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సమగ్ర విచారణ చేపట్టి బాధిక కుటుంబాలకు న్యాయం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ మారిటింగ్ కమిటీ సభ్యులు ఓ మమతారెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు రంగారెడ్డి, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు విన్నవిస్తున్న నారాయణ కుటుంబం

కొత్త ఆవిష్కరణలను ప్రదర్శించాలి

- కలెక్టర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నేటి బాలలే రేపటి సైంటిస్టులు అని, విద్యార్థులు తమలో ఉండే సృజనాత్మకత ను వెలికి తీసి నూతన ఆవిష్కరణలను ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు. శనివారం ప్రభుత్వ టౌన్ మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రయోగాత్మకంగా ఆవిష్కరించిన వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న ఇన్నోవేటివ్ ఆలోచనలను ప్రయోగాత్మకంగా ప్రదర్శించేందుకు ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ ప్రదర్శనలు విద్యార్థులకు సాంకేతికతతో పాటు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని అందిస్తాయన్నారు. జిల్లాలో పాఠశాల, మండల స్థాయిలో ఎంపిక చేసిన ప్రాజెక్టులను జిల్లా స్థాయిలో ప్రదర్శించడం జరుగుతోందన్నారు. అదే విధంగా ఫిబ్రవరి 28న రాష్ట్ర స్థాయిలో కూడా ఈ ప్రాజెక్టులను ప్రదర్శిస్తారన్నారు. అందుకుగాను విద్యార్థులు ఎంతగానో కృషి చేశారని వారికి సహకరించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్క శాస్త్రవేత్త కూడా విద్యార్థి దశ నుండే ఎంతో ఉన్నత స్థానానికి ఎదిగారన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసేలా తల్లిదండ్రులు విద్యార్థులను చేయూత అందించాలన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని దేశానికి మంచి పేరు తేవడంతో పాటు వారిలో ఉన్న నైపుణ్యాన్ని ప్రతిభను నిరూపించుకోవాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా స్థాయి వైజ్ఞాన ప్రదర్శనలో వివిధ ప్రభుత్వ పాఠశాలలు ద్వారా ఎంపికైన ప్రాజెక్టులను జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రాజెక్టుల రూపకల్పనలో విద్యార్థులు చూపిన ప్రతిభను అబ్బుర పరిచాయి. ఈ ప్రదర్శనలో డిఇఒ రంగారెడ్డి, , ఎస్ఎస్ఎ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వేణుగోపాల్, జిల్లా సైన్స్ అధికారి రంగమ్మ, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలను పరిశీలిస్తున్న కలెక్టర్ కోటేశ్వరరావు

అనుభవజ్ఞులైన శిక్షకులతో మైపర్ విద్యార్థులు

మైపర్ ఫార్మసీలో ఉద్యోగ నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు మైపర్ ఫార్మసీ కళాశాలలో శనివారం ఉద్యోగ నైపుణ్య శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహస్థాపకులు ఎస్‌హెచ్ఆర్‌డి సైకాలజిస్ట్ లీడర్షిప్ కోచ్ కెరియర్ మెంటర్ , స్టూడెంట్ కౌన్సిలర్ ఐ ఇందుమతి, సహస్థాపకులు ఎస్‌హెచ్‌హెర్‌ఆర్‌డి,హెచ్‌ఆర్ ప్రొఫెషనల్ డేటా టాలెంట్ టెక్నాలజీ ఇంటిగ్రేటర్ ఫార్మా రంగంలో19 సంవత్సరాలు అనుభవం గల వివిధ దేశాలలో హెచ్‌ఆర్ గా పనిచేసిన జి.భాస్కరరావు విద్యార్థులకు కెరియర్ గురించి వారి భవిష్యత్తు ప్రణాళిక తయారు చేసుకొనడంలో నేర్చుకొనవలసిన జాగ్రత్తలు తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ కళాశాలలతో కెరియర్ గైడెన్స్ కు, అలాగే వృత్తి నైపుణ్యతను పెంపొందించుటకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి కుమార్ రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కాసర్ల సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయలసీమ ప్రజలకు శుభవార్త

మెడికవర్‌లో త్వరలో క్యాన్సర్ ఇనిస్టిట్యూట్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఎన్నో ఏళ్ల రాయలసీమ ప్రజల కలను నిజం చేయబోతున్నది మెడి కవర్ ఆసుపత్రి యాజమాన్యం. కర్నూలు జిల్లాలో ఎన్నో ఏళ్లుగా అగ్రగామిగా ఎంతోమంది ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్ త్వరలో క్యాన్సర్ సర్వీస్ ని అందించబోతున్నది. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రుల వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో మెడి కవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ను కర్నూలు పట్టణంలో ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాంత ప్రజలకు క్యాన్సర్ వచ్చిందంటే చెన్నై, హైదరాబాదు వంటి మహానగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇకపై రాయలసీమ ప్రాంత ప్రజలకు ఆ పరిస్థితి ఉండదని ఆయన పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం త్వరలో అత్యాధునిక వైద్య పరికరాలతో మెడికవర్ హాస్పిటల్స్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సేవలు ప్రారంభించబోతున్నదని ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో హాస్పిటల్ సెంటర్ హెడ్ నీలా రెడ్డి , ఆస్పత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు పార్కులు అభివృద్ధి చేస్తాం: కుడా చైర్మన్

ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్

కర్నూలు అర్బన్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న గ్రామాల్లో రోడ్లు పార్కులు అభివద్ధి చేస్తామని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వారు బిల్డింగ్ ప్లాన్స్ ఆన్‌లైన్ ద్వారా అప్రూవల్ పై పంచాయితీ సెక్రెటరీలకు శిక్షణ కార్యక్రమంలో చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి , వైస్ చైర్మన్ , మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ పాల్గొన్నారు. చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని గ్రామ, వార్డు, సచివాలయ వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాలో 15400 కిలోమీటర్లు భూమి ఉందని, ఇందులోని భూములను డెవలప్ చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థాయి నుండి నగరాల వరకు బిల్డింగ్ నిర్మాణాలకు సంబంధించిన ప్లాన్స్ ఆన్‌లైన్ ద్వారానే అప్రూవల్ చేస్తున్నామన్నారు. మాన్యువల్ ద్వారా అప్రూవల్ చేసేటప్పుడు గ్రామపంచాయతీల అనుమతితో తీర్మానం చేసుకొని ఫీజు నిర్ణయించేవారని, ఆన్‌లైన్ ద్వారా ప్లాన్స్ అప్రూవల్ చేయాలంటే తొలుత డబ్బు చెల్లించిన తర్వాతనే ప్రొసీడింగ్ ఆర్డర్ అప్రూవల్ అవుతుందని అన్నారు. ఎన్రోల్యాప్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ ప్రైవేట్ సంస్థ అరుణ్ తేజ, శ్వేత కుమారి పంచాయతీ సెక్రెటరీలకు, డివిజనల్ పంచాయతీ అధికారులకు, ఇఒఆర్‌డిలకు గృహ నిర్మాణాల ప్లాన్స్ అప్రూవల్‌కు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ ఇచ్చారు. పిఒలు విజయ భాస్కర్, సంధ్య, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్, జిల్లాలోని డివిజనల్ పంచాయతీ అధికారులు, ఇఒఆర్‌డిలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

కెవిపిఎస్ డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పికోటేశ్వరరావు, ఎండి.ఆనంద్‌బాబు

కెవిపిఎస్ డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కెవిపిఎస్ 2023 డైరీని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు శనివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సమస్యలపై పని చేస్తున్న కెవిపిఎస్ 2023 డైరీ ని తీసుకరావడం అభినందనీయమన్నారు. డైరీలో సామాజిక ఉద్యమ నాయకులైన బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా పూలే, సావిత్రి బాయి పూలే, బాబు జగజ్జీవన్ రామ్‌ల జీవిత ప్రధాన ఘట్టాలతో పాటు, రాజ్యాంగంలోని ప్రధానమైన అధికరణలు, వివిధ రకాల చట్టాలు ఇందులో పొందుపరచడం ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఆనంద్ బాబు, రాష్ట్ర కమిటి సభ్యులు డి.విజయమ్మ, ఎన్‌జి.కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్సులు ఆర్ పెద్దబాబు, ఆంధ్ర గురుస్వామి, నగర ఉపాధ్యక్షులు ఎం.విజయ్, నాయకులు బాలన్న, అశోక్, రవి పాల్గొని కలెక్టర్ కోటేశ్వరరావుతో పాటు డైరీని ఆవిష్కరించారు.

ప్రజాధనం వృధా చేస్తున్న మునిసిపల్ అధికారులు : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పున్నమి గెస్ట్ హౌస్ పక్కన బాగున్న రోడ్డును ధ్వంసం చేసి ఎటువంటి ట్రాఫిక్ లేని ప్రాంతంలో మళ్లీ తిరిగి రోడ్డు వేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం సరైన పద్ధతి కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో వేసిన సిమెంట్ రోడ్డు దాదాపు 45 అడుగుల విస్తీర్ణంలో ఉందని, మళ్లీ రోడ్డు విస్తరణ పేరుతో స్థానికులు వేసుకున్న 5 అంగుళాల మందం ఉన్న సిమెంటు రోడ్డును పగలగొట్టి దానిపై సిమెంట్ రోడ్డు వేయబోతున్నారని తెలిపారు. ప్రజలు కడుతున్న పన్నులతో వచ్చే కోట్ల రూపాయలు ఈ రకంగా అవసరం లేని అభివృద్ధి పనులు చేస్తూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ఆయన విమర్శించారు. మున్సిపల్ అధికారులు కేవలం గుత్తేదారుల కోసం ఇలాంటి పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

సమన్వయంతో ప్రజలముందుకెళ్లాలి

కల్లూరు అర్బన్‌లోని గృహ సారథులకు శిక్షణ లో బివై. రామయ్య, కాటసాని

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు సమన్వయంతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ బివై. రామయ్య, నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సూచించారు. శనివారం రావూరి గార్డెన్స్‌లో వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంత్‌రెడ్డి అధ్యక్షతన కల్లూరు అర్బన్ పరిధిలోని గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పాణ్యం నియోజకవర్గ పరిశీలకులు, జెడ్‌పిటిసి గోపవరం గోకుల్‌కృష్ణారెడ్డి, పట్టభద్రుల ఎన్నికల ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యవేక్షకులు కుమారస్వామి రెడ్డి హాజరయ్యారు. బివై. రామయ్య మాట్లాడుతూ వైఎస్ జగన్‌కు ఎంతో ముందు చూపు ఉందన్నారు. కోవిడ్ సమయంలో కరోనాతో సహజీవనం చేయాల్సి ఉంటుందని, రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉండాలని చెబితే ప్రతిపక్షాలు ఎగతాళి చేశాయని, చివరికి అదే జరిగిందన్నారు.మ్యాటర్ ఏమాత్రం లేకపోయినా ఇద్దరు అసమర్థులు యువగళం, వారాహి అంటూ యాత్రలు చేస్తున్నారని అన్నారు. అందులో వాళ్ళు ఏం మాట్లాడుతున్నారో ప్రజలకు అర్థంకాక నవ్వుకుంటున్నారన్నారు. కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా ఏంటో ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి ఇంటికి రూ.లక్షకు నుంచి 10 లక్షలకు పైగా లబ్ది చేకూరుతుందని అన్నారు. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి ఇంటికి 'మా నమ్మకం నువ్వే జగన్' అనే స్టిక్కర్ అతికించాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు గాజుల శ్వేతారెడ్డి, సాపూరి మాధూరి, వై.వెంకటేశ్వర్లు, చిన్న నర్సింహులు, సాన శ్రీనివాసులు, మిద్దెచిట్టెమ్మ, నారాయణరెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, లక్ష్మిరెడ్డి, కో అప్షన్ మెంబర్ కృష్ణమూర్తి, నాయకులు బాలచంద్రరెడ్డి, శ్రీధర్ రెడ్డి, వీరయ్య, సాయి, రంగారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బివై.రామయ్య,

కంభదహాల్‌లో జగనన్న ఇళ్లను పరిశీలించిన ఎఇ

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలోని కంభదహాల్‌లో హౌసింగ్ ఎఇ సుమంత్ శనివారం జగనన్న ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అర్హులందరికీ బిల్లులు సకాలంలో అందిస్తామని సకాలంలో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రంగన్న, అసిస్టెంట్ ఇంజినీర్ లావణ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల బూతులను తహసీల్దార్ తనిఖీ

ప్రజాశక్తి సి బెళగల్

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సిబెళగల్ లోని హైస్కూల్లో తహసీల్దార్ శివశంకర్ నాయక్ శనివారం బూతులను తనిఖీ చేశారు. అన్నీ సౌకర్యాలు కల్పించాలని ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని అన్నారు. ప్రశాంతంగా ఓటు వేసుకువాలని ఈ సందర్భంగా ఓటర్లకు సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశులు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు

ప్రజాశక్తి - కౌతాళం

అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మిరప పంట సాగు చేస్తున్న రైతు రూ.లక్షకు పైగా పెట్టుబడి పెట్టినా కనీసం 50 కిలోల నుంచి ఒక క్వింటా దిగుబడి రావడంతో ఆర్థికంగా నష్టపోయారని తెలిపారు. నాసిరకం విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేసిన పత్తి రైతులకు దిగుబడి రాక పూర్తిగా నష్టపోయినట్లు చెప్పారు. ఎకరాకు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు ఎకరాకు ఒక క్వింటా నుంచి రెండు క్వింటాళ్ల వరకు దిగుబడి రావడంతో రైతు అప్పులు పాలయ్యారని తెలిపారు. ఈ రైతులకు పంట బీమా పథకం అమలు చేసి, ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మిరప రైతుకు ఎకరాకు రూ.లక్ష, పత్తి రైతుకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. 8 వారాలైనా ఉపాధి కూలిలు రాకుంటే కూలీలు ఎలా జీవనం సాగించాలని ప్రశ్నించారు. మండలంలో వలసలు పెరుగుతున్నాయన్నారు. వలసల నివారణలో అధికారులు, ప్రభుత్వం విఫలం చెందారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలతో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య, కన్వీనర్ ఈరన్న, వెంకటేష్, వీరేష్, ఉల్లిగమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా భూమిరెడ్డిని గెలిపించండి

- మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి తరపున పోటీ చేస్తున్న భూమిరెడ్డి గోపాల్ రెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి కోరారు. శనివారం గోపాల్‌రెడ్డి కుమారుడు సాయి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, ఆస్పత్రుల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి బలపరచిన అభ్యర్థి భూమిరెడ్డి గోపాల్ రెడ్డికి అమూల్యమైన పట్టభద్రుల ఓటును వేసి వేయించి గెలిపించాలని కోరారు. దయాసాగర్, కొండయ్య చౌదరి, సుందర్ రాజు, రంగస్వామి గౌడ్, తాలూకా మైనార్టీ ప్రధాన కార్యదర్శి తురేగల్ నజీర్ అహ్మద్ పాల్గొన్నారు.

జగనన్న ఇంటి నిర్మాణాలు వేగవంతం

- మండల ప్రత్యేకాధికారి శ్రీరాములు

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలో జగనన్న ఇంటి నిర్మాణాలు వేగవంతమయ్యేలా చూడా లని మండల ప్రత్యేకాధికారి శ్రీరాములు హౌసింగ్ అధికారులకు సూచించారు. శనివారం మండల కార్యాలయం లో ఎంపిడిఒ సుధాకర్ రాజు అధ్యక్షతన హౌసింగ్ అధికారులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం కుందనగుర్తి గ్రామంలో జగనన్న కాలనీలోని నిర్మాణాలను పరిశీలించారు. ఈనెల చివరి నాటికి ప్రతి గ్రామంలో జగనన్న ఇంటి నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయని హౌసింగ్ అధికారులు తెలిపారు. వారంలోపు కుందనగుర్తి గ్రామంలో నాలుగు నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. ఎపిఎం నాగార్జున, హౌసింగ్ అధికారి భవ్య, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మారుతి పాల్గొన్నారు.

కుందనగుర్తి జగనన్న కాలనీలోని ఇంటి నిర్మాణాలను పరిశీలిస్తున్న శ్రీరాములు

'నగరడోనా' పనులు త్వరగా పూర్తి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - చిప్పగిరి

నగరడోనా రిజర్వాయర్ పనులను త్వరగా పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం జిల్లా బృందం నగరడోనా రిజర్వాయరలో జరిగే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కీర్తిశేషులు వైఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో నగరడోనా రిజర్వాయర్‌కు నిధులు మంజూరు చేశారని తెలిపారు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల నిర్మాణానికి నోచుకోలేదన్నారు. నిర్మాణం అంచనా రూ.11 కోట్ల నుంచి రూ.58 కోట్లకు పెరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పనులు ప్రారంభించడం మంచిదన్నారు. రిజర్వాయర్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కాంట్రాక్టర్ నాసిరకంగా పనులను చేపడుతున్నారని తెలిపారు. దీర్ఘకాలికంగా ప్రజలకు అందుబాటులో ఉండే నగరడోనా రిజర్వాయర్ పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని కోరారు. పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయని, పనులను వేగవంతం చేసి నగరడోనా, రామదుర్గం, నేమకల్లు, సంగాల, మాచునూరు, అర్ధగేరి తదితర గ్రామాల రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.హనుమంతు, సిపిఎం ఆలూరు మండల కార్యదర్శి కెపి.నారాయణ స్వామి, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరన్న, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మైనా, శివ పాల్గొన్నారు.

నగరడోనా రిజర్వాయర్ పనులను పరిశీలిస్తున్న రాధాకృష్ణ, బృందం

వైసిపితోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

అభివృద్ధి, సంక్షేమం వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని అయ్యప్పస్వామి గుడి వంక దగ్గర రూ.కోటి వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణ, గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వార్డుల్లోనూ పనులు జరుగుతున్నాయని చెప్పారు. సుధాకర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కెఎస్.రఘు, వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, డిఇఇ మనోహర్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, అధికార ప్రతినిధి కె.సునీల్ కుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగ కల్పన ప్రభుత్వ బాధ్యత : చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. వైడబ్ల్యుసిఎస్ (సొసైటీ) భవనం సిఇఇపి - డిఆర్‌డిఎ ట్రైనింగ్ సెంటర్‌లో జరిగే డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రముఖ కంపెనీలు గ్రీన్ టెక్, హెటిరో లాబ్స్, సుకృతి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, హీల్ మై ఫ్యామిలీ, వన్ పాయింట్ వన్ సొల్యూషన్, ఖజానా జ్యువెల్లరీ, సివిజన్ హోల్డింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్, లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్, కుటుంబ కేర్ ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్, హెల్ప్ యువర్ నీడ్స్ డిజిటల్ మార్కెటింగ్ సర్వీసెస్, నవభారత్ ఫర్టిలైజర్స్, జియోమార్ట్, శ్రీరామ్ చిట్స్ ప్రముఖ కంపెనీలు రావడం శుభపరిణామమని చెప్పారు. సుధాకర్ రెడ్డి, ఎంపిపి కేశన్న, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కెఎస్.రఘు, వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు విరుపాక్షి రెడ్డి పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ఎర్రకోట

సిద్ధేశ్వర కాలనీలో దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు సిద్ధేశ్వర కాలనీలో శనివారం 200 మంది కుటుంబాలకు పైగా రెన్యూ పవర్ కంపెనీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెన్యూ పవర్ అడ్మిన్ శ్రీనివాసులు, సెట్ మేనేజర్ ఉదయ్ మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు రెన్యూ పవర్ సహాయ, సహకారాలు అందజేయడంలో ముందుంటుందని తెలపారు. ఆలూరులోని సిద్ధేశ్వర కాలనీలో సిపిఐ వ్యకాస ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులు వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నబి రసూల్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూపేష్ మాట్లాడారు. రెన్యూ పవర్ కంపెనీ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం సేవా కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. సిపిఐ నాయకులు రామాంజనేయులు, ఎస్ఎస్.బాష, సిద్ధలింగ, శివ, ఓబులేసు, తులసమ్మ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న రెన్యూ పవర్ సిబ్బంది

'యువగళం' వాలంటీర్లపై దాడి అమానుషం

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' వాలంటీర్లపై నేమ్ బోర్డులు లేని పోలీసులు దాడి చేయడం, కేసులు బనాయించడం అమానుషమని టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు విమర్శించారు. శనివారం ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్రకు రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాదరణను చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న జగన్‌కు ఓటమి భయంతో చెమటలు పడుతున్నాయన్నారు. పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ పాదయాత్ర బంగారుపాళ్యం చేరుకోగానే విద్యుత్ నిలిపివేయడం సిగ్గుచేటని తెలిపారు. అనుమతులున్నా మూడు వాహనాలను సీజ్ చేసి బహిరంగ సభ జరగకుండా ఆపేశారన్నారు. పాదయాత్రలో టిడిపి కార్యకర్తలపై దాడులు చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, పాదయాత్ర ఇక నుంచి సజావుగా జరిగేలా చూడాలని డిజిపిని కోరారు. జగన్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేస్తామన్నారు.

లోక్ అదాలత్ ద్వారా కేసుల రాజీ ప్రయత్నాలు

- సిఐ శ్రీనివాసులు

ప్రజాశక్తి - మంత్రాలయం

పోలీసు స్టేషన్ పరిధిలో గల కేసుల్లో ఇరువురి మధ్య సయోధ్య కుదిర్చి లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సిఐ శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఎస్ఐ వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో వివిధ కారణాల వల్ల నమోదు చేసిన కేసులకు సంబంధించిన వ్యక్తులను స్టేషన్ వద్దకు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తగాదాల వల్ల కలిగే అనర్థాలను వివరించి రాజీ పడే విధంగా సూచనలు చేశారు.

In the Court of the Presiding Officer (Judge) The Land Acquisition, Rehabilitation and Resettlement Authority, Tirupati Region, Tirupati
I.A.No. 81/2022, L.A.O.P.No. 117/2019
Land Acquisition officer (RDO), Kurnool ...Referral Authority
Vs
Smt. Buchamma ...Claimant
I.A. Notice to Respondent No.1
R1) Smt. Buchamma Residing at Sakunala Village, Orvokallu Mandal, Kurnool District
Please take notice that the above I.A. No.81 of 2022 in LAOP No.117 of 2019 filed by the Proposed claimant by name Kanugala Devanna for claiming compensation in S.No. 609/B2 an extent A.C. 4.90 cents Situated in Sakunala Village, Orvokallu Mandal, Karnool District and the same was posted to 21.02.2023 for your appearance. So please do present on that day at 10.30 A.M. before the above court either personally or through an advocate and file objections if any, other wise you will be set experty in the above suit proceedings.
Date of Hearing : 21.02.2023
Orders given by Court
M.SIDDA REDDY, Advocate, Tirupati

నాలుగు లైన్లుగా ఆదోని బైపాస్ రోడ్డు

- ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణ శివారులో 167వ జాతీయ రహదారికి అనుసంధానంగా ఆదోని - ఎమ్మిగనూరు రహదారి నుంచి ఆదోని - పత్తికొండ రహదారి మీదుగా ఆదోని - ఆలూరు రహదారి వరకు కొత్తగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డును 150 అడుగుల్లో నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధ్యక్షతన ఆర్‌అండ్‌బి శాఖ, ఎన్‌హెచ్ శాఖ అధికారులతో బైపాస్ రోడ్డు నిర్మాణంపై ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటికే చేపట్టిన రోడ్డు నిర్మాణాన్ని నాలుగు లైన్లుగా మార్పు చేసి 100 నుంచి 150 అడుగులకు విస్తరించేందుకు రెవెన్యూ, ఆర్అండ్‌బి అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం బైపాస్ రోడ్డు నిర్మాణానికి 100 అడుగుల భూసేకరణ జరిగిందని చెప్పారు. దీనిని మరో 50 అడుగులు పెంచి 150 అడుగులతో నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నాలుగు లైన్ల రోడ్డుగా బైపాస్ రోడ్డు నిర్మించాలని జాతీయ రహదారుల మండలి డైరెక్టర్ సూచించారని, ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే మార్క్ వేసిన 100 అడుగుల రోడ్డు పనులు చేపట్టాలని, రెండో విడతగా మిగిలిన రోడ్డు విస్తరణకు భూసేకరణ చేసేందుకు చర్చించుకుందామని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారని వివరించారు. బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం త్వరలోనే టెండర్లు పిలుస్తారని, రోడ్డు నిర్మాణ పనులు కూడా ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే మరో 50 అడుగుల కోసం భూ సేకరణ రెండో విడతగా చేపడతామన్నారు. బైపాస్ రోడ్డులో భూములు, ప్లాట్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని తెలిపారు. ఎన్‌హెచ్ నిబంధనల ప్రకారం నష్టపరిహారం ఉంటుందని చెప్పారు. బైపాస్ రోడ్డు బాధితులు ఎవరూ నష్ట పరిహారం విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బాధితులందరికీ ఆశించిన స్థాయి కన్నా అధికంగానే పరిహారం ఇచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఆదోని పట్టణ అభివృద్ధికి, బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం అందరూ సహకరించాలని కోరారు. ఎన్‌హెచ్ శాఖ అధికారి ఇంద్ర, ఎమ్మెల్యే ప్రత్యేక సలహాదారులు నరసింహమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం:111/2020
మన్నం వెంకట నారాయణ ... వాది
వర్సెస్
మన్నం రమణయ్య మరియు 21 మంది ఇతరులు ... ప్రతివాదులు
టు,
D3) బోయపాటి లక్ష్మీదేవి, భర్త చిన్న చెన్నయ్య, హిందూ, గృహిణి, R/o బుక్కాపురం గ్రామం, మహానంది మండలం కర్నూలు జిల్లా,
నోటీసు
పై నంబరు గల దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్ని సార్లు కోర్టు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేస్తున్నందున నీకు కోర్టు సమన్లు జారీ నిమిత్తం శ్రీ కోర్టు వారి ఆదేశములు మేరకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది. పై దావా యొక్క తదుపరి వాయిదా తేదీ: 28-02-2023న ఉన్నందున ఆరోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావాను నీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియచేయెడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ :28-02-2023
ఉదయం గం.10.30ని. లకు. ఇట్లు
వరికూటి నాగరాజు, B.Com., B.L,
వాది తరపు న్యాయవాది,
పొదిలి,ప్రకాశం జిల్లా.
సెల్ :9440140498

హైదరాబాద్‌కు వెళ్లి పింఛను అందజేసిన వాలంటీరు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రభుత్వం నుంచి మంజూరైన పింఛన్‌ను వాలంటీరు దస్తగిరమ్మ హైదరాబాద్‌కు వెళ్లి అందజేశారు. మంత్రాలయం పంచాయతీ పరిధిలో నివాసముంటున్న బలిజ మల్లమ్మ గత కొన్ని రోజుల క్రితం కింద పడి కాలు విరిగింది. మల్లమ్మ చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని మల్లారెడ్డి నారాయణ మున్సిపల్ హాస్పిటల్‌లో ఉంటున్నారు. వాలంటీరు దస్తగిరమ్మ హైదరాబాద్‌కు వెళ్లి ఆమెకు వృద్ధాప్య పెన్షన్ రూ.2750 అందజేశారు. శనివారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య వాలంటీరు దస్తగిరమ్మను అభినందించారు.

పింఛను అందజేస్తున్న వాలంటీరు

క్విజ్ పోటీల్లో 'నేషనల్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆదోని

డివిజన్ పరిధిలో శ్రీమహాయోగి లక్ష్మమ్మవ్వ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో పట్టణంలోని నేషనల్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచారని నేషనల్ విద్యాసంస్థల అధినేత గోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. ప్రథమ స్థానంలో శివకీర్తన, ద్వితీయ స్థానంలో నిలిచిన సచిన్‌తో పాటు తర్ఫీదు ఇచ్చిన అధ్యాపకులు ఇజ్రాయిల్, కిశోర్, శివరాజ్‌ను అభినందించారు. మరిన్నీ విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, సత్యశ్రీ పాల్గొన్నారు.

విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తున్న ప్రిన్సిపల్

'ఉపాధి' సోషల్ ఆడిట్‌లో

రూ.66 వేల రికవరీకి ఆదేశం

- రూ.కోట్లలో ఉపాధి పని, రికవరీ రూ.66 వేలు

ప్రజాశక్తి - నందవరం

మండలంలో ఉపాధి హామీ చట్టంలో రూ.కోట్లలో పనులు జరిగితే రూ.66 వేలు రికవరీ చూపించి చేతులు దులుపుకున్నట్లు విమర్శలు వస్తున్నాయి. శనివారం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ ప్రజా వేదిక సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ అడిషనల్ పీడీ సలీం బాష హాజరయ్యారు. మండలంలో ఉపాధి హామీ చట్టం కింద 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి 31 వరకు 14 పంచాయతీల్లో రూ.1.59 కోట్ల ఉపాధి పనులు జరిగాయి. గ్రామాల్లో ఉపాధి పనుల్లో రికవరీ మాత్రం రూ.66,874 రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. రికవరీకి ఆదేశించిన పంచాయతీల్లో అత్యధికంగా నాగలదిన్నె రూ.43,032, అత్యల్పంగా కనకవీడు రూ.310, సోమలగూడూరు రూ.3750, గురజాల రూ.1500, ఇబ్రహీం పురం రూ.1074, మిట్టా సోమాపురం రూ.4874, నందవరం రూ.709, నది కైరవాడి రూ.1625, పొనకలదిన్నె రూ.7500 చొప్పున రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే కొన్ని పనుల్లో రీప్లేస్‌మెంట్ కింద రూ.1,66,803 తిరిగి చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. రూ.కోట్లలో పనులు జరిగితే రూ.వేలల్లో రికవరీ చూపించడంతో అక్కడికి వచ్చిన ప్రజలు అవాక్కయ్యారు. ఇలాగే సామాజిక తనిఖీలు జరిగితే ప్రభుత్వానికి సామాజిక తనిఖీ కోసం అయ్యే ఖర్చు డబ్బులు కూడా రాని పరిస్థితి ఉంటుందని ప్రజలు విమర్శలు వ్యక్తం చేశారు. జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి సిద్ధ లింగమూర్తి, డిఆర్‌డిఎ ఎఒ షరీఫ్, ఎంపిడిఒ కృష్ణమూర్తి, ఏపీడీ అల్లిపీరా, క్వాలిటీ కంట్రోలర్ గోవర్ధన్, పిఆర్ ఎఇ జయన్న, జడ్‌పిటిసి నిఖిల్ చక్రవర్తి, ఎపిఒ మాలిక్ బాషా పాల్గొన్నారు.

మిట్టా సోమాపురం ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలి

మిట్టా సోమాపురం ఫీల్డ్ అసిస్టెంట్ వీరస్వామి అవినీతికి పాల్పడుతున్నారని, వెంటనే తొలగించాలని మిట్టా సోమాపురం సర్పంచి లక్ష్మీదేవి తనయుడు, వైసిపి నాయకులు నరసింహులు కోరారు. సోషల్ ఆడిట్‌లో జిల్లా అడిషినల్ పీడీకి గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి పనికి రాలేని వ్యక్తులను కూడా పనికొచ్చినట్లు రికార్డులు సృష్టించి, ఉపాధి కూలిలు వేస్తున్నారని తెలిపారు. ఉపాధి కూలీలు చేసే వారికి తక్కువ కూలిలు అందుతున్నాయన్నారు. సర్పంచి అయినా తమకు ఎలాంటి సమాచారం అందించకుండా ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని తెలిపారు. ఉపాధి కూలీలు కూడా 100 మందికి మించి పనులకు హాజరు కావడం లేదని, ఫీల్డ్ అసిస్టెంట్‌ను వెంటనే తొలగించాలని కోరారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు చేస్తున్న వైసిపి నాయకులు నరసింహులు

'యువగళం'తో వైసిపికి దడ...

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జి గుడిసె కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

'యువగళం పాదయాత్ర' విజయవంతంగా కొనసాగుతోందని, లోకేష్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి వైసిపికి దడ పుట్టిందని టిడిపి మాజీ ఇన్‌ఛార్జి గుడిసె కృష్ణమ్మ, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ దేవేంద్రప్ప, భాస్కర్ రెడ్డి తెలిపారు. 'యువగళం' 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఆదోనిలోని సిటీ ప్రెస్ కార్యాలయంలో లోకేష్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాది మంది యువత ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని మండిపడ్డారు. ఉద్యోగావకాశాలు లేక చాలామంది నిరుద్యోగులుగా ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మోసం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందని విమర్శించారు. ఉద్యోగులకు కూడా సరైన సమయంలో జీతాలు ఇవ్వకుండా మానసిక వేదనకు గురి చేస్తోందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా 'యువగళం పాదయాత్ర' పూర్తవుతుం దని చెప్పారు. ఎల్ఎల్‌సి మాజీ ఛైర్మన్ రామస్వామి, ఆలూరు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ జయరాం, నాయకులు మురళీ మాజీ సర్పంచి కారుమంచప్ప, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, సోమశేఖర్ రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్, బలాదూర్ అసిన్ బాష, బీపీ గాది లింగప్ప పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడారు. 'యువగళం పాదయాత్ర'తో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, నాయకులకు ఓటమి భయంతో చెమటలు పడుతున్నాయని తెలిపారు. ఆ భయంతోనే కొందరు అధికారులను అడ్డుపెట్టుకొని పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు.

ఆదోనిలో గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

11న అంతర్ రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

దేవనకొండ : మండలంలోని కొత్తపేట గ్రామంలో మస్తాన్ వలీ దర్గా ఉరుసు ఉత్సవాల సందర్భంగా ఈనెల 11న అంతర్ రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. పోటీల్లో పాల్గొనే వృషభ యజమానులు ఈనెల 10లోపు రూ.600 ప్రవేశ రుసుం చెల్లించాలన్నారు. గెలుపొందిన వృషభాలకు మొదటి, రెండో, మూడో, నాలుగో, ఐదో, ఆరో బహుమతులు రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వృషభ యజమానులు 9640372702, 9010623549 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

పంట నమోదు, ఈకేవైసి పూర్తి చేయాలి

- వ్యవసాయ సంచాలకులు మహ్మద్ ఖాద్రీ

ప్రజాశక్తి - మంత్రాలయం

పంట నమోదు, ఈకేవైసి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని వ్యవసాయ సంచాలకులు మహ్మద్ ఖాద్రీ తెలిపారు. శనివారం స్థానిక రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిష్టర్‌ను, కియోస్క్ మిషన్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటల నమోదు ప్రక్రియ, ఈకేవైసితో పాటు ప్రధాన మంత్రి కిసాన్ ఈకేవైసి ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం రైతులు సాగు చేసిన వరి పంటల సాగును పరిశీలించి తగిన సూచనలు చేశారు. అనంతరం స్థానిక అగ్రి ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌ను సందర్శించిన రిజిష్టర్‌ను, ఎరువులు, విత్తనాల నాణ్యతను పరిశీలించారు. ఎఒ జీరా గణేష్, ఎఇఒ నరసింహుడు, శ్రీధర్, విఎఎలు మదార్, ఉషాలక్ష్మి పాల్గొన్నారు.

కియోస్క్ మిషన్‌ను పరిశీలిస్తున్న మహ్మద్ ఖాద్రీ

టూరిస్ట్ పోలీసు అవుట్ పోస్టులో డీఎస్పీ తనిఖీ

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠం ఆవరణంలో ఏర్పాటు చేసిన టూరిస్ట్ పోలీసు అవుట్ పోస్టును డీఎస్పీ వినోద్ కుమార్ తనిఖీ చేశారు. శనివారం శ్రీమఠం ముందు భాగంలో కలియుగ వైకుంఠంలా ఉన్న మధ్వ కారిడార్‌కు కుడి వైపున టూరిస్ట్ పోలీసు అవుట్ పోస్టు ఏర్పాటు ద్వారా భక్తులకు సరైన సూచనలు చేయడంతో పాటు తగిన భద్రత కల్పించి భక్తుల నుంచి మన్ననలు పొందాలని సూచించారు. సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్ రాజు, అవుట్ పోస్టు సిబ్బంది ఉన్నారు.

అవుట్ పోస్టును తనిఖీ చేస్తున్న డీఎస్పీ

మహారాజశ్రీ డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
O.S.No. 550/2022
గంగిశెట్టి వెంకటసుబ్బయ్య .... వాది
V/s.
పోతూరు విజయ్ కుమార్,
S/o. హెచ్. గురుమూర్తి,
ఇంటి నెం. 28/63, మేడపైన,
1 టౌన్ పోలీస్ స్టేషన్ కర్నూలు సిటి, కర్నూలు జిల్లా.
... ప్రతివాది
దావా సమన్లు
పై నెంబరు దావాలోని వాది, ప్రతివాది అయిన మీ పై దావా ప్రాంసరి బాకీ రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావా వాయిదా 20-02-2023 వున్నది. పై తేదిన ఉదయం గం॥ 10:30 నిమిషాలకు మీరు గాని మీ తరపున వకీలు గారు గాని పై కోర్టు నందు హాజరు అయ్యి ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. లేని యెడల పై తెలిపిన కోర్టు వారు సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయుచున్నాము.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా : 20-02-2023
లక్ష్మిశెట్టి క్రిష్ణప్రసాద్
న్యాయవాది, డోన్,
నంద్యాల జిల్లా.
సెల్ : 99852 47737

నాడు-నేడు పనులను పూర్తి చేయాలి

ప్రజాశక్తి - బనగానపల్లె

నాడు-నేడు పనులను త్వరగా పూర్తి చేయాలని సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ లలిత కుమారి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను లలిత కుమారి, అసిస్టెంట్ అకడమిక్ ఆఫీసర్ మానిటరింగ్ ఆఫీసర్ యూనుస్ భాషలు సందర్శించి నాడు-నేడు పనులపై హెచ్ఎంలతో చర్చించారు. కార్యక్రమంలో ఎంఈఓ స్వరూప, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, సిఆర్‌పిలు, డిటిపి తదితరులు పాల్గొన్నారు

ఎస్ఎస్‌సిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి : పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ లలిత కుమారి పేర్కొన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపుదల కోసం డోన్ డివిజన్ పరిధిలోని మ్యాథమెటిక్స్, పి సైన్సు, ఎన్ సైన్సు సోషల్ సబ్జెక్టు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంఇఒ స్వరూప, సిఆర్‌పిలు, డిటిపి తదితరులు పాల్గొన్నారు.

వరి పొలాలను సందర్శించిన ఎఒ

ప్రజాశక్తి - మహానంది

మండలంలోని బొల్లవరం గ్రామంలో డ్రమ్ సీడర్‌తో వేసిన వరి పంట పొలాలను శనివారం మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ సాగు ఖర్చుతో అధిక లాభం పొందడానికి డ్రమ్ సీడర్ పద్ధతి చాలా ఉపయోగపడుతుందని తెలియజేశారు. వ్యవసాయ సహాయకులు చంద్రశేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

బండి ఆత్మకూరులోని కుమ్మరి కుంట వీధిలో నిన్న విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగి నష్టపోయిన ముంతల ఆంజనేయులు కుటుంబాన్ని ఆదుకుంటామని తహశీల్దార్ ఉమారాణి తెలిపారు. శనివారం అగ్నికి ఆహుతి అయిన వస్తువులను తహశీల్దార్ పరిశీలించారు. ప్రభుత్వం నుండి సహాయం అందించేందుకు నివేదికలు తయారుచేసి పంపుతామని తెలిపారు. ఆర్ఐ సుప్రియ, విఆర్ఒలు ఏసుపాదం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - మహానంది

జగనన్న గృహ లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో శివ నాగజ్యోతి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం సీతారామపురం గ్రామపంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ వాసుదేవుడు సందర్శించారు. అనంతరం సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి, ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని సచివాలయ సిబ్బందికి ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహా సంకల్పంతో పేదవారికి సొంత ఇంటి కల నెరవేర్చాలని, స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సాయం చేస్తున్నారని, అందుకు లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని అన్నారు.

ఉపాధి పనులను ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని అంకిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీలో ఉపాధి కింద జరుగుతున్న ఖండిత కందకాలు పనులను ఎంపిడిఒ సుబ్బరాజు శనివారం పరిశీలించారు. అనంతరం మస్టర్ వెరిఫికేషన్ చేసి, ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యం, ఏపీవో అధికారి గంగన్న, టెక్నికల్ అసిస్టెంట్ రమణమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ నరేంద్ర పాల్గొన్నారు.

శిరివెళ్లలో ట్రాఫిక్ ఇక్కట్లు..

- హడలెత్తిపోతున్న ప్రజలు - ఇబ్బందుల్లో వాహనదారులు

ప్రజాశక్తి సిరివెళ్ల

శిరివెళ్ళ మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య వాహనదారులను పట్టి పీడిస్తుంది. ప్రధానంగా ఇరుకు రహదారులు, నిబంధనలు పాటించని వాహన చోదకులు, సరైన పార్కింగ్ ప్రదేశాలు లేకపోవడం రహదారిపైనే పార్కింగ్ చేయడం ప్రధాన కారణంగా ఉన్నాయి. దీంతో సాధారణ ప్రజలు ఏదైనా పనితో రోడ్డుపై అడుగు పెట్టాలంటే హడలెత్తిపోతున్నారు. ఏ ప్రధాన కూడళిలోనైనా ట్రాఫిక్ వలయమే... ఏ ప్రధాన కూడలికి వెళ్లినా ఈ ట్రాఫిక్ వలయంలో చిక్కుకుని ఉక్కిరిబిక్కిర వాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని స్థానిక రాజస్థాన్ సెంటర్, బస్ స్టాండ్‌ల వంటి ప్రధాన రహదారుల్లో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు వేల సంఖ్యలో పాదచారులు వెళ్తూ వుంటారు. అలాగే ఉదయం 8 గంటల నుండి 9:30 గంటల వరకు, సాయంత్రం వేళ 4:30 నుండి 6 వరకు మండల కేంద్రం, పాఠశాలలు , కళాశాల లకు చెందిన బస్సులు , వ్యాన్‌లు ఈ సమయాల్లో రావడంతో ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువై వాహనాలు ఎక్కడికక్కడ చాలా సమయం వరకు నిలిచిపోతున్నాయి. అలాగే వరికోత మెషిన్‌లు, సరుకు తరలించే భారీ వాహనాలు, లారీలు వంటి వాహనాలు ట్రాఫిక్ సమస్యకు మరో కారణం అవుతున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్ టి సెంటర్‌లో ద్విచక్ర వాహనదారులు , బస్ స్టాండ్‌లో ఆటో డ్రైవర్‌లు ఎలాంటి జరిమానాలు విధించలేరనే భావనతో వారికి ఇష్టం వచ్చిన ప్రదేశాల్లో వాహనాలు నిలిపి వదిలేసి ఇష్టానుసారంగా రోడ్లపైనే నిలబడి వాహనం

వస్తున్నా దారివ్వకుండ మీటింగులు పెట్టుకుంటున్నారు. దీంతో అత్యవసర సమయంలో అంబులెన్సులు వస్తే వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. వ్యాపారస్తులు, పాదచారులు, వాహనదారులు ట్రాఫిక్‌ను నియంత్రించాలని కోరుతున్నారు.

వైసిపిని అఖండ మెజార్టీతో గెలిపించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నందివర్గం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రెండవ రోజు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డిని 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే అర్హులైన ప్రతి పేదవానికి రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించగలమని తెలిపారు. కార్యక్రమంలో కుర్ణి సంఘం రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ మెటికెల శ్యామలాదేవి, సర్పంచ్ వి. లక్ష్మీదేవి, ఉప సర్పంచ్ షరీఫ్, ఎంపీటీసీ ఎం. నారాయణ, మాజీ ఎంపిటిసి బి.సంటేన్న, నాయకులు వీరం రెడ్డి శేఖర్ రెడ్డి, బాదినేని శ్రీనివాస యాదవ్, బండారు సుబ్బరాయుడు, రామకష్టుడు, ఖాజా హుస్సేన్, కొండారెడ్డి, నాగేశ్వరరావు, నాయకులు ,కార్యకర్తలు ఎంపీడీవో శివరామయ్య, ఎంఈఓ స్వరూప, వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, బనగానపల్లె రూరల్ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ గర్జప్ప, వెలుగు ఏపిఎం తిరుపాలు రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీర్ రమణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బుక్లెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో మధుసూదనరెడ్డి, ఎంఈఓ వెంకటరామిరెడ్డిలు వంట ఏజెన్సీ నిర్వాహకులను హెచ్చరించారు. శనివారం రుద్రవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని తిని రుచి చూశారు. స్టోర్ రూమ్ లో ఉన్న కోడిగుడ్లు చెక్కిలు బియ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు జగనన్న గోరుముద్దులో భాగంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలని నియమ నిబంధనలు పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వంటశాలను పరిశీలించి భోజనం వండే సమయంలో పరిశుభ్రత పాటించాలని వంట చేసే నిర్వాహకులకు సూచించారు. గత విద్యా సంవత్సరం పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు 10 పరీక్షలలో ఆశించిన ఫలితాలు సాధించలేకపోయారని ఈ విద్యా సంవత్సరం అయినా 10 తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి పది పరీక్షలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకున్నా మీపైన చర్యలు తప్పవని ఉపాధ్యాయులను హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి సుజాత ఖజాముద్దీన్ తో పాటు పలు ఉపాధ్యాయులు సిఆర్పి రామయ్య వంట ఏజెన్సీ నిర్వాహకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైసిపి దుర్మార్గపు పాలన : టిడిపి

బండి ఆత్మకూర్ : రాష్ట్రంలో వైసిపి దుర్మార్గపు పాలన అంతం కావాలని, టిడిపి పాలన రావాలని టిడిపి సీనియర్ జిల్లా నాయకులు చిట్టంబొట్ల భరద్వాజ శర్మ పేర్కొన్నారు. శనివారం బి కోడూరు గ్రామంలో ఇదేమి ఖర్మ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల ప్రజలకు వివరించారు. మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు వి మల్లేశ్వర్ రెడ్డి, నాయకులు వెంకటరామయ్య, చలమయ్య, జాకీర్ ఖాన్, లక్ష్మిరెడ్డి, అన్వర్ ఖాన్, కార్యకర్తలు పాల్గొన్నారు

సమస్యలపై సమాధానాలు కరువు..?

- సర్వ సభ్య సమావేశంలో వెల్లువెత్తిన సమస్యలు
- నోరెళ్ళబెట్టి న అధికారులు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండల అధ్యక్షుడు శెట్టి ప్రభాకర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఎంపీడీవో భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. కొంత మంది ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి గ్రామ సమస్యలు తీసుకొచ్చారు. అధికారుల నుండి సరైన సమాధానం లేక నోరెళ్ల బెట్టారు. రెవెన్యూ అధికారి యుగంధర్ రెడ్డి దృష్టికి పలు రకాల సమస్యలు పుసులూరు సర్పంచ్, ఎంపిటిసి దశ రథ రామి రెడ్డి తీసుకొచ్చారు. అధికారులు చూస్తాం, చేస్తామని దాట వేశారు. ఏదేమైనా సమావేశం ఆలస్యంగా ప్రారంభించినా సమయానికి మాత్రం ముగించడం గమనార్హమన్నారు.

జిల్లా సైక్లింగ్ ఎంపిక పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

స్థానిక ఔట్‌డోర్ స్టేడియంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) జిల్లా స్థాయి సైక్లింగ్ అండర్ 14, 17 బాల బాలికల ఎంపిక పోటీలు ప్రారంభమయ్యాయి. ఎస్‌జిఎఫ్ కార్యదర్శి లక్ష్మీయ్య , పిఇటి సంఘ ముఖ్య కార్యదర్శి వెంకటేశ్వర్లు, నంద్యాల జిల్లా సంఘ అధ్యక్షుడు ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిశోర్, వ్యాయామ , స్కూల్ గేమ్స్ కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ సైక్లింగ్‌లో క్రీడాకారులు ఎంపికయిన వారు రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 12 నుండి 14 వరకు పల్నాడు, నరసరావుపేటలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయి జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని లక్ష్మయ్య కోరారు. శనివారం జండా ఊపి సైక్లింగ్ పోటీలను ప్రారంభించారు. చివరగా రాష్ట్ర స్థాయి పోటీలకు కర్నూలు లో జరగడానికి సహకరించిన నంద్యాల జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ ను సన్మానించారు. ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శేఖర్, పద్మలత, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ పాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తి

సంఘీభావం తెలిపిన గౌరు దంపతులు

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్ర 100 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి నంద్యాల అధ్యక్షులు గౌరు వెంకట రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తమ స్వగృహం మాధవి నగర్‌లో టిడిపి నాయకులతో కలిసి విజయోత్సవ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ వార్డ్ నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ యన్‌వి.రామకృష్ణ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి కేతురూ మధు, బివిఎన్ రాజు యాదవ్, బెస్త సాధికార కమిటీ మెంబర్ పిజి వెంకటేష్, దొడ్డిపాడు బాషా, కల్లూరు అర్బన్ వార్డ నాయకులు అనిల్, పోలిరెడ్డి, పవన్ కుమార్, వెంకట స్వామి, పియు. మాదన్న, సులేమాన్, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారానికి కలెక్టర్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి-తుగ్గలి

గత సంవత్సరం పంటల చేతికిరాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రైతంగానికి రావలసిన ఇన్సూరెన్స్ చాలామంది రైతులకు అందలేదని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, సిఐటియు మండల కార్యదర్శి రంగస్వామి, రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం పెండేకల్లుకు వచ్చిన కలెక్టర్ కోటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఒక వృద్ధ మహిళ తనకు పెంచిన రావడంలేదని జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. అర్హత ఉన్న నాకు పెన్షన్ ఇవ్వడం లేదని వద్ధ మహిళ కలెక్టర్ దగ్గర వాపోయింది. సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ మండలంలో 600 మందికి దాకా రైతులకు ఇన్సూరెన్స్ వర్తించ లేదన్నారు. దీంతో రైతుల చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. స్పందించిన కలెక్టర్ అక్కడ ఉన్న అధికారులకు సమస్యను పరిష్కరించాలన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి

సిఎం సహాయ నిధి పేదలకు ఒక వరం: ఎమ్మెల్యే శ్రీదేవి

ప్రజాశక్తి-పత్తికొండ : సిఎం సహాయనిధి పేదలకు ఒక వరమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. శనివారం పత్తికొండ ఎమ్మెల్యే స్వగృహంలో సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి బాధిత కుటుంబాలు అందజేశారు. తలారి రాజశేఖర్ (దూదేకొండ)రూ. 2,00,000, ఊడల భానుమతి (శ్రీరంగాపురం) రూ.2,00,000, శ్రీరాములు (ఆర్. మండగిరి) రూ. 2,00,000, ములకల గంగాధర్ (రామచంద్రాపురం) 2,00,000, నరేష్ కుమార్ (ఆర్. మండగిరి) రూ.2,00,000, బొగ్గుల శ్రీనివాసులు (పందికోన) రూ.32,000 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. మా మీద ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే శ్రీదేవికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

కల్లూరుఎంఇఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పదవ తరగతి లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కల్లూరు మండల విద్యాధికారి ఎం శ్రీనివాసులు అన్నారు. శనివారం లక్ష్మీపురం కె జి బి వి, జెడ్ పి హెచ్ ఎస్ లలో నిర్వహిస్తున్న స్టడీ అవర్స్ ను ఎం ఈ ఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత, అత్యధిక మార్కులు ఎలా సాధించాలి అనే అంశంపై టెక్నిక్స్ చెప్పారు. సోషల్ ప్రశ్న పత్రాన్ని పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. కర్నూల్ జిల్లా వైజ్ఞానిక సదస్సు స్థానిక టౌన్ మెడల్ హై స్కూల్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించడమైనదన్నారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిలికాసాండ్ గని లీజులను రద్దు చేయాలి: సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సిలికా సాండ్ లీజులను రద్దు చేసి రైతుల పొలాలను, ఆదిమానవుల చరిత్రను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకష్ణ మండల కార్యదర్శి నాగన్న శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఓర్వకల్లు మండలం కేతవరంలో గత కొంతకాలంగా పరిశ్రమ ఏర్పాటుచేసి చదువుకున్న యువతకు ఉపాధి కల్పిస్తామని గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని దీనివల్ల ప్రజలు అభివృద్ధి చెందుతారని చెప్పారన్నారు. అయితే అందుకు విరుద్ధంగా కేతవరం పొలిమేరలో మైనింగ్ జరుపుతూ చిన్న సన్నకారు రైతులు ప్రజలకు ఇబ్బంది కలిగేలా, కాలుష్యం వెదజల్లే విధంగా చరిత్ర కనుమరుగయ్యేలా పరిశ్రమాధిపతులు చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. వారికి వ్యతిరేకంగా మాట్లాడిన రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూత వేటు దూరంలో విమానాశ్రయం, అదేవిధంగా 8 వేల సంవత్సరాల క్రితం కేతవరం గుహలలో ఆదిమానవులు సంచరించారని దేశంలోనే ఆదిమానవులు సంచరించిన ప్రాంతాలలో ఇది ఒకటని అలాంటి ప్రాంతంలో భారీగా గోతులు తీసి బ్లాస్టింగ్ చేసి చరిత్ర కనుమరుగయ్యే విధంగా చేస్తున్నారని విమర్శించారు. ఆ పరిశ్రమను ఆనుకొని చిన్నా సన్నకారు రైతులు ఎకరా రెండు ఎకరాల భూమిని కన్నమడకల కేతవరం కలవందలపాడు రైతులు పంటలు వేస్తూ జీవనం పొందుతున్నారని వారి పంటలు దుమ్ము కాలుష్యం వల్ల తీవ్రంగా దెబ్బతింటున్నాయని తెలిపారు. మరి కొంతమంది రైతులు ఎటువంటి ఆధారాలు లేకపోయినా భూమిని సాగు చేస్తూ జీవిస్తున్నారని వారి పొలాలలో ప్రభుత్వం లీజులు మంజూరు చేస్తే సాగుదారులు నష్టపోతారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తక్షణమే లీజులను రద్దుచేసి చరిత్రను కాపాడాలని ఆ పరిశ్రమవల్ల వెదజల్లే కాలుష్యం వల్ల దెబ్బతింటున్న రైతుల పొలాలను రక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పొల్యూషన్ బోర్డు కార్యాలయాన్ని బాధిత రైతులను సమీకరించి ముట్టడిస్తామని హెచ్చరించారు.

క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవాలి

జి జి హెచ్ సూపర్డెంట్ డాక్టర్ జి నరేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన తెచ్చుకోవాలని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ జి.నరేంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం జి జి హెచ్ లోని ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీలో వరల్డ్ క్యాన్సర్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా ప్రజలలో అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతీయేట ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రి ఆవరణ నుండి ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీ వరకు వైద్యులు , వైద్య విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు ఏమైనా క్యాన్సర్ సిమ్టమ్స్ ఉన్నట్లైతే ఆసుపత్రికి వచ్చి జనరల్ సర్జరీ ఒపి14 నెంబర్ల ద్వారా స్క్రీనింగ్ చేపించుకోవాలని ప్రజలకు తెలిపారు. క్యాన్సర్ లక్షణాలు ముందుగానే తెలుసుకున్నట్లయితే వ్యాధి తీవ్రతను గుర్తించి త్వరగా వైద్యంను అందించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల అడిషనల్ డిఎంఇ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, డాక్టర్ ప్రభాకర రెడ్డి, డాక్టర్ మాణిక్యరావు, డాక్టర్ రాధా రాణి, డాక్టర్ మాధవి శ్యామల, డాక్టర్ ప్రకాష్, ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ రమేష్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శివబాల నాగాంజన్, డాక్టర్ కిరణ్ కుమార్, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

కాన్సర్ అవగాహ న కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ నరేంద్రనాథ్‌రెడ్డి

క్యాన్సర్ పై అవగాహన

ప్రజాశక్తి-మద్దికెర

క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మద్దికెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు నాగేష్ , శ్రీలక్ష్మి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా శనివారం పీర్లచావిడి వద్ద ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్య అధికారులు మాట్లాడుతూ ప్రాథమిక దశలో క్యాన్సర్‌ను గుర్తించ గలిగితే నయం చేయడం సులువన్నారు. క్యాన్సర్ వ్యాధి నివారణకు అవసరమైన జాగ్రత్తలు గూర్చి తెలియజేశారు. క్యాన్సర్‌కు సంబంధించిన లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని, స్క్రీనింగ్ పరీక్షల ద్వారా ప్రాథమిక దశలోనే రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించ వచ్చునన్నారు. వాతావరణ కాలుష్యం, లైఫ్ స్టైల్, పొగతాగడం, వంటల్లో వొకసారి వాడిన నూనెను మళ్ళీ వాడడం, గుట్కా, ఖైని, పాన్ మసాలా వాడడం, తదితర వాటివల్ల క్యాన్సర్ రావడానికి అవకాశం ఉందన్నారు. శరీరం లో ఏ భాగంకైనా క్యాన్సర్ రావచ్చని, ముందస్తు నిర్ధారణ, సరైన చికిత్స ద్వారా క్యాన్సరును జయించవచ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్‌బాషా, పబ్లిక్ హెల్త్ నర్స్ సరస్వతి, హెల్త్ ప్రొవైడర్ అంజలి సచివాలయం హెల్త్ కార్యదర్శి సువర్ణ, హెల్త్ అసిస్టెంట్ ప్రకాష్ రావు, ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

మద్దికెరలో క్యాన్సస్ పై అవగాహన కార్యక్రమంలో వైద్యులు, స్థానికులు

వైసిపిలో లుకలుకలు

ఆదాయాల కోసం అధికార పార్టీ కార్పొరేటర్ల అర్రులు
అసంతృప్తి వాదులంతా సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : అధికార పార్టీ వైసిపిలో అసంతృప్తి లుకలుకలు బయటికి పొక్కుతున్నాయి. అధికారం ఉన్నా ఏమి వెనకేసుకోలేకపోతున్నామన్న అసంతృప్తి కొంతమంది కార్పొరేటర్లలో బయలుదేరింది. ఈ నేపథ్యంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లో కొంతమంది కార్పొరేటర్లు అసంతృప్తి వాదులు జతకట్టేందుకు సిద్ధమయ్యారు. అధికార పార్టీకి ప్రస్తుతం బయటినుంచి కాకుండా ఇంటిలోనూ పోరు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో కొంతమంది అసంతృప్తిలో ఉన్న అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్లు శనివారం కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో సమావేశమయ్యారు. ప్రధానంగా 17 మంది అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. వారిని ఏకం చేయడంలో కోడుమూరు నియోజకవర్గంలో నుంచి ఒకరు, కర్నూలు నియోజవర్గం నుంచి ఇద్దరు, మాజీ ఎమ్మెల్యే వర్గం నుంచి మరో ఇద్దరు ప్రధాన పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా అధికార పార్టీ తరపున ఎన్నికైన సందర్భంలో భారీ ఎత్తున ఆర్జించవచ్చన్న ఆశలు నాలుగేళ్ల పాలనలో అలాంటి వాటికి అడ్డుకట్ట పడిందనే చెప్పొచ్చు. దీనితో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుతో వారు పెంచుకున్న ఆశలు ఆవిరి అయిపోయాయి. ఎన్నికైనప్పటికీ పనులు లేకపోగా నామినేషన్ పనుల్లో సైతం తమకు దక్కడం లేదన్న అసంతృప్తి వారిని వేధిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇరు గ్రూపులు ఒకరిని ఒకరు లాగుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. అవినీతి రహిత పాలనను అందించాలని అధినేత ఓవైపు మార్గనిర్దేశం చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఆదాయాల కోసం ఇలా అర్రులు చాస్తున్న కార్పొరేటర్ల వ్యవహార శైలి పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తోందడంలో ఎలాంటి సందేహం లేదు. ఓవైపు ఆర్థిక బలంతో ప్రతిపక్ష పార్టీ నాయకుడు అసంతృప్తి వాదులను తమ పార్టీ వైపు లాగేందుకు ప్రయత్నాలు సాగుతుండగా, మరోవైపు సొంత పార్టీలో ఉన్న వారే చీలికలకు గ్రూపు తగాదాలకు కారణమవుతుండడంతో నగర కార్పొరేషన్ లో అధికార పార్టీ ప్రభావం సన్నగిల్లి ప్రతిపక్ష బలోపేతానికి స్వయంగా అధికార పార్టీయే అవకాశాన్ని ఇచ్చే పరిస్థితి ఎదురవుతోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి అసంతృప్తుల పట్ల సరైన నిర్ణయాన్ని పార్టీ తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు పార్టీ కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు.



నష్టాల మిరప

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

మిరప రైతులు నష్టాల్లో మునిగి పోయారు. ఖరీఫ్ సీజన్‌లో ఎంతో ఆశతో కౌలు రైతులు, రైతులు మిరప పంట సాగు చేశారు. అధిక వర్షాలు, తామర పురుగు వల్ల దెబ్బతిని పూర్తిగా మిరప పంట చెడిపోయింది. ఎకరాకు 20 క్వింటాలు దిగుబడి రావాల్సి ఉండగా కనీసం 2 క్వింటాళ్లు కూడా దిగుబడి రావడం లేదు. ఎకరాకు రూ.లక్షకు పైగా పెట్టుబడి పెట్టిన కూలీల ఖర్చులు కూడా చేతికి రావడం లేదు. 140 రోజులు పెంచిన పంటను కళ్లెదుటే ఎండిపోవడంతో ట్రాక్టర్ ట్రిల్లర్‌తో దున్నివేస్తున్నారు. ఎంతో ఆశతో సాగు చేస్తే మిరప పంట నష్టాలు తెచ్చిపెట్టిందని అంటున్నారు. మిర్చి పంటలు చేతికి అందకపోవడంతో రైతులు నష్టాల ఊబిలో కూరు కుపోయారు. ఆదిలో నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతులకు ఆ తర్వాత పంట దిగుబడి కూడా పూర్తిగా తగ్గిపోయింది. ఇదే సమయంలో ధరలు పడిపోవడంతో రైతులు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. మరోవైపు బ్యాంకులు సైతం రుణాలు కట్టాలంటూ రైతులపై ఒత్తిడి పెంచుతున్నాయి. పరిస్థితి ఇలాగే ఉంటే ఈ ఆత్మహత్యలు మరింతగా పెరిగే అవకాశం ఉందని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వం మిరప రైతులను ఆదుకునే ప్రయత్నం చేయకుండా సమస్యను కేంద్ర ప్రభుత్వంపైకి నెట్టే ప్రయత్నం చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మొండి చేయి : కేంద్ర బడ్జెట్ జిల్లాకు మొండిచేయి చూపించింది. జిల్లా ప్రాజెక్టుల ప్రస్తావన ఎక్కడా కనిపించలేదు. జిల్లాకు కేటాయింపులు శూన్యంగానే కనిపించాయి. రైల్వే జడ్జెట్‌లోనూ జిల్లాకు కేటాయింపులు దక్కలేదు. జిల్లాలోని పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల కేటాయింపుల అతీ గతీ లేదు. రంగాల వారీగా పద్దులు ప్రకటించడం మినహా స్పష్టత కరువైంది. కర్నూలు సమీపంలో ఏర్పాటు చేయనున్న రైల్వే కోచ్ తయారీ ఫ్యాక్టరీకి కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు శూన్యమే. కర్నూలు జిల్లాలోని ఐఐఐటి డిఎంను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్ర బడ్జెట్‌లో పేర్కొన్నా నిధుల కేటాయింపుల విషయంలో స్పష్టత కొరవడింది. ఆ సంస్థ స్థాపించినప్పటి నుంచి కేంద్ర బడ్జెట్‌లో ఇదే మాట చెబుతున్నా అభివృద్ధికి నిధులు మాత్రం కేటాయించడం లేదు. బడ్జెట్‌లో ఉపాధి హామీకి నిధులు తగ్గించడాన్ని నిరసిస్తూ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలోనూ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

అవీ..ఇవీ..అన్నీ

విజయ పాల డైరీలో తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని జిల్లా వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టారు. సభలు, సమావేశాలపై ఆంక్షలు విధించే జిఒ1ను రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. జగనన్న చేదోడు లబ్ధిదారులకు ఆ మొత్తాన్ని ఖాతాలో జమ చేశారు. రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలను నంద్యాలలో నిర్వహించారు.

టెండర్లలో నిబంధనలు గాలికి..

- మహానందిలో అధికారి అండదండలుంటే చాలు..
- ఆలయ ఆదాయమే పరమావధి..
- భక్తుల వసతులు పట్టించుకోని వైనం..

ప్రజాశక్తి - మహానంది

ప్రముఖ శైవక్షేత్రం మహానందిలో స్వామి అమ్మవార్ల దర్శనార్థమై నిత్యం వేల సంఖ్యలో దేశ నలుమూలల నుండి భక్తులు వస్తుంటారు. ప్రతి సంవత్సరం ఆలయ ఆదాయంలో భాగంగా మహానంది పుణ్యక్షేత్రంలో ప్రైవేటు టెండర్లు నిర్వహిస్తూ ఉంటారు. ఈ సంవత్సరం కూడా ఫిబ్రవరి 2న పలు రకాల ప్రైవేట్ టెండర్ల బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ బహిరంగ వేలంలో, సీల్ టెండర్లలో హెచ్చు పాటాదారునికి టెండర్ దక్కుతుందనేది నిబంధన. ఈ నిబంధనలో భాగంగా వేలం దక్కించుకున్న హెచ్చుపాటదారుడు వేలం మొత్తం నగదును పాట ముగిసిన వెంటనే ఆలయ అకౌంట్‌కు జమ చేయాలి. కానీ ప్రస్తుతం ఆ నిబంధనలు పేపర్ వరకు మాత్రమేనా లేక అందరికీ వర్తిస్తాయా అర్థం కాని అయోమయ స్థితిలో స్థానికులు ఉన్నారు. ఈ రోజుకి మూడు రోజులు గడుస్తున్నా ఇంకా వేలం మొత్తం నగదును కొన్ని టెండర్ల వాళ్ళు జమ చేయకపోవడంపై పలు రకాల అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఓ అధికారి అండదండలు ఉంటే నిబంధనలు పట్టించుకోరేమో అని కొందరు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఆ ఉన్నత స్థాయి అధికారి గతంలో కూడా ఆర్థికంగా వారి సామాజిక వర్గం వారికి టెండర్లలో ఆర్థిక సహాయం చేసి టెండర్ దారుల వల్ల లాభం పొందిన పరిస్థితులు కూడా ఉన్నాయి. ప్రస్తుత టెండర్లలో కూడా ఆ అధికారి వారి సామాజిక వర్గం వారికి టెండర్ వచ్చేలా చేయడంలో చాలా కృషి చేశారని స్థానికుల వాదన. అంతేకాకుండా 2022-2023 సంబంధించిన పలు రకాల టెండర్లలో బకాయిలు ఉన్నా కూడా అధికారులు ఉపేక్షిస్తున్నారు ఎందుకోనని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ టెండర్లతోపాటు పలు రకాల దుకాణాలు, ఇతర వ్యాపార సముదాయాల బకాయిలు సుమారు లక్షల్లో పెండింగ్లో ఉన్నా అధికారులు ఎందుకు పట్టించుకోవట్లేదని అర్థం కాని పరిస్థితి. ఆలయ అధికారులు వ్యాపారస్తులందరికీ సమన్యాయం చేయట్లేదని స్థానికుల వాదన. అధికార పార్టీ నేతలతో పరిచయాలు ఉన్న వారికి ఒక విధంగా, ఏ పరిచయాలు లేనివారికి మరో విధంగా నిబంధనలు ఉంటాయా అని ప్రశ్నలు లేవనెత్తుతున్న పరిస్థితి క్షేత్రంలో నెలకొంది. ఆలయ అధికారులకు ఆలయానికి వచ్చే ఆదాయం తప్ప భక్తుల వసతుల కోసం ఏమి చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. ఆలయానికి వచ్చే భక్తులకు కనీస అవసరాలయిన మంచి వసతులతో కూడిన గదులు, ఉచిత దర్శనాలు, నిత్యాన్నదానం కల్పించడంలో ఆలయ అధికారుల కృషి తేటతెల్లమవుతుంది. మహానంది క్షేత్రంలో ఆలయ ఆదాయమే పరమావధిగా అధికారులు పాలన సాగిస్తున్నారని భక్తులు వాపోతున్నారు.

ఆలయ ఇఒ చంద్రశేకర్ రెడ్డి వివరణ : ఈ విషయంపై ఆలయ ఇఒను వివరణ కోరగా రెండు రోజుల క్రితం జరిగిన ప్రైవేట్ టెండర్లలో 50 శాతం మొత్తం కట్టారు. కొబ్బరికాయలు విక్రయించే హక్కు పొందిన పాటాదారుడు మాత్రం సోమవారం వరకు గడువు అడిగారని వివరణ ఇచ్చారు.

పనులు పూర్తి చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎంపి ల్యాడ్స్ కింద మంజూరై ప్రగతిలో వున్న పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు సంబంధిత బిల్లులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 2019-20 నుండి 2022-23 వరకు యంపి ల్యాడ్స్ కింద మంజూరైన పనుల ప్రగతిపై ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిసి రోడ్లు, డ్రైన్స్, తాగునీటికి సంబంధించి ప్రగతిలో వున్న పనులు, పూర్తయిన పనులకు బిల్లులను సమర్పించాలని ఆదేశించారు. ఇంకా ప్రారంభం కాని పనులకు టెండర్ ప్రక్రియ వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా పకడ్బంధీగా చేపట్టాలన్నారు. ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పూర్తయిన పనులకు యం.పి ల్యాడ్స్ కింద పూర్తయినట్లు బోర్డులు ప్రదర్శించడంతో పాటు సంబంధిత ఫోటోలు పంపాలన్నారు. పనులు ప్రారంభ సమయంలో ప్రోటోకాల్ పాటించాలని ఆయన సూచించారు. సమీక్షలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామకృష్ణ, మునిసిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

తొలగించిన కార్మికులను తీసుకోవాలి

- లేనిపక్షంలో పాల డైరీని ముట్టడిస్తాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - నంద్యాల

విజయ పాల డైరీలో దాదాపు 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులను అన్యాయంగా తొలగించడం దారుణమని, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో పాల డైరీని ముట్టడిస్తామని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు హెచ్చరించారు. కార్మికుల తొలగింపు, లేబర్ అధికారులు, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం అధ్యక్షత రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ మాట్లాడుతూ గత 18 నుండి 20 సంవత్సరాలుగా పని చేస్తున్న విజయ పాల డైరీ కార్మికులను అకారణంగా నాలుగు నెలల కిందట తొలగించడం అన్యాయమన్నారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అనేక సార్లు జిల్లా లేబర్ అధికారులకు, జిల్లా కలెక్టర్, జెసికి వినతి పత్రాలు ఇచ్చిన సందర్భంగా విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చి తీసుకోకపోవడం బాధాకరమన్నారు. లేబర్ అధికారులు విజయ పాల డైరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం అధికార రాజకీయ పార్టీలకు కొమ్ము కాయడమేనని, కార్మికులకు నష్టం కలిగించడమేనని అన్నారు. భవిష్యత్తులో అన్ని సంఘాలను కలుపుకొని ఆందోళన ఉదతం చేస్తామని, యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 6 నుంచి 19 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో నిరసనలు, 20 నుండి 24వ తేదీ వరకు రిలే దీక్షలు, అనంతరం చలో పాల డైరీ కార్యక్రమాన్ని చేపట్టి ఉద్యమాన్ని ఉదతం చేస్తామని తెలిపారు. అంతటిలోపు కార్మికులను విధుల్లోకి తీసుకోకపోతే యాజమాన్య తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ కె.ప్రసాద్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రఫీ, టిడిపి మధు, కాంగ్రెస్ ప్రసాద్, ఐయుఎంఎల్ సలాం మౌలానా, డివైఎఫ్ఐ, పిడిఎస్యు, ఎస్ఎఫ్ఐ, ప్రజాసంఘాల నాయకులు లక్ష్మణ్, రఫీ,మధు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, జిల్లా నాయకులు తోటమద్దులు, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్,కోశాధికారి వెంకట లింగం,జిల్లా నాయకులు రత్నమయ్య, బాల వెంకట్, భాస్కర్, తిరుపతయ్య, సోమన్న, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ఆటో బోల్తా - ఇద్దరు విద్యార్థినులు మృతి

ప్రజాశక్తి -ప్యాపిలి

ఆటో బోల్తా పడి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. శనివారం మండలంలోని నేరడుచెర్ల గ్రామానికి చెందిన రంగన్న, శివమ్మ కూతురు రజిని, మదార్, ఐరా కూతురు షాహిదా (మదార్ ఆటో డ్రైవర్) రోజులాగే రాచెర్ల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు శనివారం ఉదయం ఆటోలో వెళ్లారు. సాయంత్రం స్కూల్ నుంచి నేరడుచర్లకు వస్తుండగా పొలిమేర దగ్గరకు రాగానే రోడ్డు కిందకు ఉండడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. విద్యార్థినులు 10వ తరగతి రజిని (15), 8వ తరగతి షాహీదా (13) అక్కడికక్కడే మరణించారు. మిగతా విద్యార్థినులకు గాయాలయ్యాయని హెచ్ఎం తోగట సురేష్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాచర్ల ఎస్ఐ హుస్సేన్ బాషా తెలిపారు.

మృతి చెందిన విద్యార్థినులు

వైసిపిలోకి ముస్లిం మైనారిటీ కుటుంబాలు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని తిమ్మనాయుని పేట గ్రామంలో 63 ముస్లిం మైనారిటీ కుటుంబాలు శనివారం టిడిపిని వీడి వైసిపిలో చేరాయి. వారందరికీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని వర్గాలు కలిసికట్టుగా గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని తెలిపారు. వైసిపి నాయకులు చిన్న మదార్‌సా, మహబూబ్ పీరా, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియాతో చర్చిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా, ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్

ఆర్ఎఆర్ఎస్ భూములు వైసిపికి అప్పగించడం మానుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందారెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వేలాది మంది రైతులకు సేవలందిస్తున్న ఆర్ఎఆర్ఎస్ భూములను వైసిపికి దారాదత్తం చేస్తే చూస్తూ ఊరుకోమని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్‌తో కలిసి ఆర్ఏఆర్ఎస్ ఏడిఆర్ వెంకటేశ్వర్లు కలిసి వైసిపికి కేటాయించనున్న భూములపై మాట్లాడారు. ఎమ్మెల్యే శిల్పా ఇప్పటికే తమ స్వార్థం కోసం ఆర్ఏఆర్ఎస్ భూముల్లో మెడికల్ కాలేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టరని, భీమవరం రస్తాలో 70 ఎకరాల ప్రభుత్వ భూమిని కళాశాలకు వినియోగించాలని తాము చేసిన సూచన సైతం పక్కనపెట్టి, మెడికల్ కాలేజీకి అడ్డు వస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు ఏకంగా స్టాఫ్‌ని కూడా కాళీ చేయించేందుకు చేస్తున్న ప్రయత్నాలను తాము అడ్డుకుంటామన్నారు. ఇప్పటికైనా శిల్పా స్వార్థం కోసం ఆర్ఏఆర్ఎస్‌ను తరలించే ప్రయత్నం మానుకుని రైతులకు అండగా ఉండాలని హితవు పలికారు. లేకుంటే రైతుల మద్దతు తీసుకొని ఆందోళన చేస్తామని భూమా బ్రహ్మానంద రెడ్డి హెచ్చరించారు. నారా లోకేష్‌కు ఎమ్మెల్సీ పదవి ఇప్పిస్తాననని, ఆయన ఎమ్మెల్యే కూడా గెలవలేడని కిషోర్ రెడ్డి మాట్లాడుతున్నాడని, నారా లోకేష్ గురించి మాట్లాడే స్థాయి ఎమ్మెల్యే రవికి లేదన్నారు. స్థాయి తెలుసుకుని మాట్లాడాలన్నారు. నోరు అదుపులో పెట్టుకో అంటూ ఎమ్మెల్యేని ఘాటుగా హెచ్చరించారు.

ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరి

సిరివెళ్ల : మండలంలోని ఆయా గ్రామాలలో రబీ పంటలు సాగు చేసిన రైతులు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు తెలిపారు. శనివారం మండలంలోని ఎర్రగుంట్ల గ్రామ పంట పొలాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందుల మల్లేశ్వరి ప్రసాద్ రెడ్డి, రమణ రెడ్డి, గ్రామ వ్యవసాయ సలహా మండలి సభ్యుడు తిరుపతి రెడ్డి, వెలుగొండ రెడ్డి, గ్రామ రైతులు, మండల వ్యవసాయ అధికారి సుధాకర్, వ్యసాసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

రెవిన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలో రూ.90 లక్షలతో నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆర్అండ్‌బి ఎస్‌సి నాగరాజు, ఈఈ సురేష్ బాబు, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలో నిర్మించిన కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనాన్ని రూ.90 లక్షలతో అన్ని వసతులతో నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఎంపిపి హెచ్ మానసవీణ, జడ్పిటిసి లక్ష్మీ సుబ్బమ్మ, పట్టణ సర్పంచ్ ఎల్లమ్మ, ఎంపీడీవో శివరామయ్య, ఆర్అండ్‌బి డిఇ సురేంద్రబాబు బనగానపల్లె, కొలిమిగుండ్ల తహశీల్దార్లు శ్రీనివాసులు, ధోని ఆల్ఫ్రెడ్, అవుకు ఎంపిడిఒ ఆజంఖాన్, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, ఆర్ఐ రాఘవేంద్ర, యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, వీఆర్వోల సంఘం అధ్యక్షులు సురేష్ రెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షులు కోనేటి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సన్నల జనార్ధన్ రెడ్డి, వైసిపి సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ సాదుల శివశంకర్ రెడ్డి, నాయకులు బండి బ్రహ్మానంద రెడ్డి, కుమ్మరి సురేష్ బాబు సాదుల రవీంద్రనాథ్ రెడ్డి, కర్నాటి సురేంద్రబాబు, అంబటి రవికుమార్ రెడ్డి, ఒంటెద్దు చిన్నపరెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, చెర్ల కొత్తూరు మాధవరెడ్డి, వెంకటాపురం శ్రీనివాసరెడ్డి, నామాల మహేష్, ఈసారి ఎల్లయ్య ఈశ్వర్ నాయక్, బాలు, గౌండ కంబగిరి, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది, డీలర్లు ,వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ఇళ్ల స్థలాలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్

పేదలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తాం : ఎమ్మెల్యే

నంద్యాల కలెక్టరేట్ : పేద ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తున్నామని, అర్హత కలిగిన ప్రతి పేదవాడికి త్వరలోనే ఇంటి స్థలం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. శనివారం ఇళ్ల స్థలాలను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా మున్సిపల్ చైర్ పర్సన్ మాభున్నిసా, ఎమ్మార్వో శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 2900 మంది లబ్ధిదారులకు త్వరలో ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేశామన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా నంద్యాల నియోజకవర్గ పేద ప్రజలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. తనపై చేసిన ప్రతి ఆరోపణకు కచ్చితంగా సమాధానం చెప్పే తీరుతానని, వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, ప్రజా ప్రతినిధిగా తనకున్న బాధ్యతలు నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే మీడియాకు ముందస్తు సమాచారం ఇచ్చే సమాధానం ఇస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు.

బ్రిడ్జిపై కట్టడాలు నిర్మించరాదు : ఎఇ

బండి ఆత్మకూర్ : కుందూ నది బ్రిడ్జిపై ఇరిగేషన్ శాఖ అనుమతులు లేకుండా ఎలాంటి కట్టడాలను నిర్మించరాదని కెసి కెనాల్ ఎఇ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం బండి ఆత్మకూర్ వద్ద కుందూనది బ్రిడ్జిపై జియో కంపెనీ సంస్థకు చెందిన కేబుల్ నిర్మాణం చేసి అది కనిపించకుండా సిమెంట్ కంకరతో గోడలా నిర్మిస్తున్న కట్టడాన్ని నిలిపివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుందూ నదికి వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు నీరు బ్రిడ్జిపై పారినప్పుడు ఇలాంటి కట్టడాలు అడ్డంగా వచ్చి జనావాసాల్లోకి నీరు వెళ్లే ప్రమాదము ఉంటుందన్నారు. రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. ఇరిగేషన్ శాఖ నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకున్న తర్వాతే నిర్మాణాలు చేపట్టాలన్నారు. పై అధికారుల ఆదేశాల మేరకు ఈ నిర్మాణాలను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

బ్రిడ్జిపైన అక్రమ కట్టడాలను పరిశీలిస్తున్న ఎఇ

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి - బనగానపల్లె

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామంలోని పెండేకంటి పబ్లిక్ స్కూల్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల, మిట్ట పల్లెలోని ఆక్సిలియం ఇంగ్లీష్ మీడియం స్కూల్ , పట్టణంలోని డాల్ఫిన్ స్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కొండపేటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రచారం చేశారు. మార్చిలో జరిగే శాసనమండలి ఎన్నికలలో పోతుల నాగరాజు ,కత్తి నరసింహారెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ, పిఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివయ్య, విద్యార్థి సమాఖ్య నాయకులు నక్క రాజేష్, షేక్ యునిస్, రాజు, హరి, బాలు, సుభాష్, సంపంగి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీలను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - రుద్రవరం

ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇన్చార్జి తహశీల్దార్ హరినాధరావు వీఆర్వోలను ఆదేశించారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన హరినాధరావును శనివారం రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, సిబ్బంది పూలమాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ తహసిల్దార్ మహబూబ్ బాషా, సీనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, వీఆర్వోలు మల్లేశ్వరప్ప, ఓబులేసు, ఓబయ్య, ఫక్రుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి నేతల పాయింట్లు తడుస్తున్నాయి : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తయితేనే వైసీపీ నేతల పాయింట్లు తడుస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నారా లోకేష్ యువ గళం పాదయాత్రను అడుగడుగునా అడ్డుకుంటున్న జగన్ రెడ్డికి తొత్తులుగా వ్యవహరిస్తున్న పోలీసులు కాకి దుస్తులు వదిలి ఖైదీ దుస్తులు ధరించక తప్పదని హెచ్చరించారు. నారా లోకేష్ పాదయాత్రకు రోజు రోజుకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న జగన్‌కి ఓటమి భయంతో చెమటలు పడుతున్నాయని విమర్శించారు. జగన్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేస్తామని తెలిపారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

సర్పంచ్‌లకు అధికారాలను బదిలీ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - ప్యాపిలి

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సర్పంచ్లకు నిధులు, విధులు, అధికారాలను వారికి బదిలీ చేయాలని సిఐటియు ప్యాపిలి మండల కార్యదర్శి షేక్ అబ్దుల్ రెహామాన్ డిమాండ్ చేశారు. సర్పంచులు నిధులు, విధులు, అధికారాలు లేక ఉత్సవ విగ్రహాలు లాగా మిగిలి పోతున్నారన్నారు. కార్యక్రమంలో సిఐటియు పోదొడ్డి రామాంజ నేయులు, పద్మశాలి శ్రీనివాసులు, ఇలియాజ్, ఫారుక్ పాల్గొన్నారు.

మాట్లాడుచున్న రహిమాన్

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

అగ్ని ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న తహల్దార్ ఉమారాణి

మండల కేంద్రంలోని కుమ్మరి కుంట వీధిలో శుక్రవారం నాడు ముంతల ఆంజనేయులు గృహంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగిన ఇంటిని తహశీల్దార్ ఉమారాణి పరిశీలించారు. ఆంజనేయులు కుటుంబంతో మాట్లాడి ప్రభుత్వం నుండి సహాయం అందించేందుకు నివేదికలు తయారుచేసి పంపుతామని ఆమె తెలిపారు. బాధితుడు ఆంజనేయులు మాట్లాడుతూ ఇంటిలోని వస్తువులు ఫర్నిచర్ బట్టలు కాలి బూడిద అయ్యాయని తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుప్రియ, విఆర్వోలు ఏసుపాదం, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మద్దిలేటి స్వామి ఆదాయం రూ.4, 58,087

ప్రజాశక్తి - బేతంచర్ల

మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంకు లడ్డు ప్రసాదం, వసతి గదుల బాడుగలు, కేశఖండన, షాపుల బాడిగలు వంటి వివిధ రకాల విరాళాల ద్వారా ఈ వారం స్వామివారికి ఆదాయం రూ.4, 58,087లు చేకూరిందని ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ సీతారామ చంద్రుడు శనివారం తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో కదలి వచ్చి తమ మొక్కుబడులు పూజలు చేయడం జరిగిందని వారన్నారు. పలువురు విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు.

రెగ్యులర్ తహశీల్దార్లను నియమించండి

ప్రజాశక్తి - వెలుగోడు

రెగ్యులర్ తహశీల్దార్లను నియమించాలని వెలుగోడు పట్టణంలో ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు కోరారు. శనివారం ఎంపీడీవో అమానుల్లా ఆధ్వర్యంలో ఎంపీపీ లాలం రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలు వెలువేత్తాయి. పట్టణంలోని ఇందిరానగర్, మాధవరం - అబ్దుల్లాపురం గ్రామాలలో బోరు చేతి పంపులను మరమ్మతు చేయా లని ఆయా గ్రామాల సర్పంచులు కోరారు. అఅంతకు మునుపు జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలను నోటు పుస్తకంలో రాసుకుంటున్నారే తప్ప వాటి పరిష్కారం దిశగా అడుగులు వేయడం లేదని మరి కొంతమంది ప్రజాప్రతినిధులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

పిడిఎఫ్ ఎమ్మెల్సీలను అరెస్టు చేయడం సిగ్గుచేటు : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు

సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్‌నే తేవాలని శాంతియు తంగా యుటిఎఫ్ కార్యాలయాల ముందు సంకల్ప దీక్ష చేస్తున్న వారిని, వారికి మద్దతుగా వెళ్తున్న ఉపాధ్యాయులను, పిడిఎఫ్ ఎమ్మెల్సీలను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కె భాస్కర్ రెడ్డి, పి వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన వారంలోపు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని అనేకసార్లు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన పరిష్కారం చేయకపోవడం వల్ల గత్యంతర లేని పరిస్థితిలో బిడిపంతులు సంకల్ప దీక్ష చేపట్టారన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లకు సిపిఎం మద్దతుగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గడపగడపకు పేరుతో మంత్రులు, ఎమ్మెల్యేలు వందలాది మందితో పాదయాత్రలు చేయవచ్చు వేలాది మందితో అధికార పార్టీ సభలు జరుపడానికి జీవో ఒకటి అడ్డు రావడంలేదని వారు ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలను, ప్రజాసంఘాలు, ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఒకటి తీసుకురావడం దుర్మార్గమన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

బాల్య వివాహాలను నిర్మూలించాలి : జూనియర్ సివిల్ జడ్జి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

బాల్య వివాహాలను నిర్మూలించాలని జూనియర్ సివిల్ జడ్జి శైలజ అన్నారు. పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో అయిదవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు పి.వాసు ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి ఎమ్.శైలజ ఆళ్లగడ్డ పట్టణంలోని పురోహితులకు,ఖాజీలకు,పాస్టర్లకు, ఐసిడిఎస్ సిబ్బందికి, మహిళా పోలీస్ అధికారులకు, పారా లీగల్ వాలంటీర్లకు బాల్య వివాహాల నిర్మూలన మీద న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి ఎం .శైలజ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే బాల్యవివాహాలను నిర్మూలించాలని తెలియజేశారు. ఈ అవగాహన సదస్సులో పురోహితులు పుల్లయ్య శర్మ, ఆళ్లగడ్డ గవర్నమెంట్ ఖాజీ జాఫర్ సాదిక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి, మహిళా పోలీసులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు. **నందికొట్కూర్ :** పట్టణంలోని మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణంలో జూనియర్ సివిల్ జడ్జి పి. తిరుమల రావు అధ్యక్షతన బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బార్ అసోసియేషన్ సెక్రెటరీ శరభయ్య, తాసిల్దారులు రాజశేఖర్ బాబు, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి శైలజ

క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించాలి

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు రవికృష్ణ

ప్రజాశక్తి - నంద్యాల

క్యాన్సర్ వ్యాధి ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్స అందించి సాధారణ జీవితం గడపడానికి అవకాశం ఉంటుందని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు రవికృష్ణ, వైద్యులు శ్రీనాథ్ రెడ్డి, సాయి ప్రణీత్ తెలిపారు. శనివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్థానిక ఉదయానందా ఆసుపత్రిలో వైద్య బృందం, ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం మిషన్ పింక్ హెల్త్ విభాగం, నంద్యాల రోటరీ క్లబ్ సంయుక్తంగా ఆసుపత్రి నిర్వహకులు డాక్టర్ భార్గవ్ రెడ్డి నిర్వహణలో క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు.

బాల అకాడమీలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

నంద్యాల పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో శనివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంను ఘనంగా నిర్వహిం్చారు. ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ క్యాన్సర్, చికిత్స తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** పొగాకు, గుట్కాలను వాడకుండా జాగ్రత్తలు పాటించాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవము సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర గౌడ్, ఎంఎల్‌ఎచ్‌పి శ్రీజ, తదితరులు పాల్గొన్నారు. **బేతంచర్ల :** మండల కేంద్రంలోని కోటపేట అల్లా బకాష్ దర్గా డ్రైవర్స్ కాలనీ, సుందరయ్య కాలనీల్లో సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో డాక్టర్ సౌమ్య క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మాధవిలత

వైసిపి పాలన అంతం కావాలి : టిడిపి

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాష్ట్రంలో వైసిపి పాలనను అంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం మైనార్టీ మహిళలు ప్రస్తుత ప్రభుత్వంలో మైనార్టీల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వమే చేయడం లేదని బుడ్డా రాజశేఖర్ దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనలో ముస్లింలకు విద్య ఉద్యోగాలు రిజర్వేషన్లను కల్పించడం జరిగిందన్నారు. లోకేష్ బాబు నిర్వహిస్తున్న పాదయాత్రలకు ఈ ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి అబ్దుల్లాపురం బాష, టిడిపి సీనియర్ నాయకులు తిరుపమయ్య, గోవింద్ రెడ్డి, శ్రీశైలం దేవస్థానం మాజీ చైర్మన్ వంగాల శివరాంరెడ్డి, రేడియం నూర్ పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** రాష్ట్రంలో వైసిపి దుర్మార్గపు పాలన అంతం కావాలని టిడిపి పాలన రావాలని టిడిపి సీనియర్ జిల్లా నాయకులు చిట్టంబొట్ల భరద్వాజ శర్మ పేర్కొన్నారు. బి కోడూరు గ్రామంలో శనివారం ఇదేమి ఖర్మ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగ దేశం పార్టీ మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు వి మల్లేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ మహిళలు సమస్యలను మాజీ ఎమ్మెల్యే బుడ్డాకు వివరిస్తున్న దృశ్యం

బి కోడూరు గ్రామంలో

భూ కబ్జాలపై మంత్రి నోరు విప్పరా : టిడిపి

ప్రజాశక్తి - డోన్

మంత్రి బుగ్గన రోజూ భూమి పూజలేనా వైసిపి నాయకులు చేస్తున్న భూ కబ్జాలపై నోరు విప్పరా అని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి ప్రశ్నించారు. శని వారం పట్టణంలోని టిడిపి కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ నియోజ కవర్గంలో చేస్తున్నటువంటి దేవా దాయ భూములు, అసైన్డ్ భూములు, రిజిస్టర్ భూములు,అన్ రిజిస్టర్ భూములను భూ కబ్జాలకు బుగ్గన మీ అనుచరగణం పాల్పడు తున్నారని ఆరోపించారు. వైసీపీకి సంబంధించిన కార్యకర్తనే మీడియా సమక్షంలో వైసిపి నాయకులే భూకబ్జా చేసి ల్యాండ్‌ను స్వాధీన పరుచుకున్నారని, తనకు రక్షణ కరువైందని అవేదన చెందిన కూడా మీలో చలనం లేదా అని ఎద్దేవా చేశారు. తక్షణమే ఎంక్వైరీ వేసి భూములు కోల్పోయిన వారికి వారి భూములు చెందేటట్లు చేస్తామని వివరించారు.

మాట్లాడుతున్న ధర్మవరం సుబ్బారెడ్డి

మాట్లాడుతున్న ఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి కేవి శివా రెడ్డి

సిపిఎస్‌ను రద్దు చేయాలి

- ఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి కేవి శివా రెడ్డి

ప్రజాశక్తి - చాగలమర్రి

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్ రద్దు చేయాలని ఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి కేవీ శివారెడ్డి డిమాండ్ చేశారు. చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన అతన్ని చాగలమర్రి వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్టు పద్ధతిన పని చేసే ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరిరెడ్డి, ఆళ్లగడ్డ తాలుకా కార్యదర్శి రామలింగారెడ్డి, కోశాధికారి రామచంద్రుడు, సిబ్బంది పాల్గొన్నారు.

టిబి గస్థులకు పౌష్టికాహారం కీట్స్ పంపిణీ

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణం మలేరియా ఆఫీస్ ప్రాగణంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో క్షయవ్యాధి గ్రస్థులను పౌష్టికాహారం కీట్స్‌ను అందజేశారు. ఆత్మకూరు,వెలుగోడు మండలంలో గల 20 మంది వ్యాధి గ్రస్తులకు 6 నెలల పాటు నెలకు రూ.10,000 విలువచేసే పౌష్టికాహారం కీట్స్‌ను ఎంపి పోచా బ్రాహ్మనందరెడ్డి సహకారంతో అందజేస్తున్నామని టీబీ మెడికల్ ఆఫీసర్ పవన్ కుమార్, గోపాల్ తెలిపారు. టీబీ సూపర్వైజర్ రవికుమార్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారస్తులు ముందుకు వచ్చి ఒక క్షయవ్యాధి గ్రస్తునికి నెలకు రూ.500 విలువచేసే పౌష్టికాహారం కీట్స్ ను 6నెలలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీ ల్యాబ్ సూపర్వైజర్ సౌజన్య, యం.ఎల్.హెచ్.పి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలను చెల్లించాలి : ఎంసి.నరసింహులు

ఇ-ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు యం సి నరసింహులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఒకటవ తేదీ వేతనాలు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బకాయిల చట్టబద్ధతపై విస్తత స్థాయిలో ఉద్యోగులకు అవగాహన కల్పించారు. సంఘం బనగానపల్లె తాలూకా సహ అధ్యక్షులుగా డాక్టర్ పి.సుజాతను కో ఆప్షన్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రప్ప, జిల్లా సహ అధ్యక్షులు గిరి శివ శంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బి.సునీల్ కుమార్, కె.సత్యం, బనగానపల్లి తాలూకా అధ్యక్షులు కంటి వైద్యాధికారి యం.సి. బిచ్చయ్య, తాలూకా కార్యదర్శి బి.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు యం.అబ్దుల్ రహీమ్, కె.రవి తేజ, ఆత్మకూరు తాలూకా అధ్యక్షులు బాల కృష్ణయ్య, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

డైరీ ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు కృషి చేయాలని నంద్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. పట్టణంలో జరిగిన సమావేశంలో చేయిచేయి కలుపుదాం.. కాంగ్రెస్ పార్టీని బలపరుద్దాం అనే నినాదానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర పూర్తి అయిందని, అన్ని రాష్ట్రాలలో పాదయాత్రలు చేయాలని, అందులో భాగంగా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు రాష్ట్రంలో పాదయాత్ర చేయను న్నారనారు. నియోజకవర్గంలో కూడా పాదయాత్ర ప్రారంభించాల న్నారు. తాలుకాలోని ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలు చేరవేయాలని నాయకులను ఆదేశించారు. గతంలో ఆళ్లగడ్డ కాంగ్రెస్‌కు కంచుకోట అని, రానున్న ఎన్నికల్లో ఆళ్లగడ్డలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంఘం రాష్ట్ర జాయింట్ కార్యదర్శి షంసుల్ హక్, తాలూకా నాయకులు గంధం మల్లేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు పుల్లయ్య, ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు,బ్లాక్ ప్రెసిడెంట్ బరగొడ్ల హుస్సేన్ బాషా, ఇతర మండలాల అధ్యక్షులు వెంకటసుబ్బయ్య , పాపాజీ, శ్రీనివాస యాదవ్, లక్ష్మీ నరసింహులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు హౌస్ అరెస్టు

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని ప్రధాన టిడిపి నాయకులను పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు. చాగలమర్రి పట్టణంలోని టిడిపి మైనార్టిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్సర్ బాష, నంద్యాల టిడిపి మైనార్టి నాయకులు కొలిమి ఉసేన్వలిలనుబీసీసెల్ స్పోక్పర్సన్ సల్లానాగరాజు, టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులను ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించడం, అఖిలప్రియను హౌస్ అరెస్టు చేయడం దృష్ట్యా చాగలమర్రి నుంచి భారీఎత్తున కార్యకర్తలు నాయకులు వెళ్లేందుకు ప్రయత్నం చేస్తారన్న ఉద్దేశ్యంతో పోలీసులు ముందస్తుగా పట్టణంలోని ప్రధాన నాయకులను హౌస్ అరెస్టు చేశారు.

కస్తూర్భాలో పాఠశాలలో ఆర్డీవో విచారణ

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఆత్మకూర్ ఆర్డీవో దాసు జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శారద శనివారం విచారణ చేశారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో పాఠశాల విద్యార్థిని చెంపపై వ్యాయామ ఉపాధ్యాయురాలు కాల్చిన ఘటనపై వేరువేరుగా విచారణ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడు తూ గత సంవత్సరం డిసెంబర్ నెల 17వ తేదీన పదవ తరగతి చదువుతున్న కీర్తి అనే విద్యార్థినిపై వ్యాయామ ఉపాధ్యాయురాలు చెంపపై కాల్చిన ఘటన విధితమే అన్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు విచారణ చేస్తున్నామన్నారు. ఘటన జరగడానికి గల కారణాలు తెలుసుకున్నారు. వ్యాయామ ఉపాధ్యాయురాలని విద్యార్థిని తండ్రి పాఠశాల ప్రిన్సిపాల్‌ను పిలిపించి వేరువేరుగా విచారణ చేశారు. వారు ఇచ్చిన సమాచారాన్ని నివేదికల రూపంలో జిల్లా ఉన్నతాధికారులకు ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ విచారణలో తహసిల్దార్ చంద్ర శేఖర్ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ మనోహర్, ఆర్ఐ జహంగీర్ బాష, పలువురు ఉన్నారు.

విచారణ చేస్తున్న ఆర్డీవో

వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి - ఆత్మకూరు

యువత చెడు మార్గాలను వీడి సన్మార్గంలో నడవాలని ఆత్మకూరు సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో సీఐ చేతుల మీదుగా లిటిల్ లెజెండ్స్ టీం క్రికెట్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూర్ అంటే క్రీడలకు మారుపేరు అన్నారు. ప్రతి క్రీడాకారుడు తాను ఆడుతున్న క్రీడల్లో పట్టుదలతో ఆడాలన్నారు. క్రికెట్ క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న శ్రీరాములు అభినందించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ సీనియర్ క్రీడాకారుడు ఏఎండి రఫీ, లిటిల్ లెజెండ్స్ జట్టు సభ్యులు ఉన్నారు. **పగిడ్యాల :** డ్రగ్స్ రహిత సమజాని నిర్మించాలని, డ్రగ్స్ వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని ముచ్చుమర్రి ఎస్ఐ నాగర్జున యువతకు సూచించారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిదం యువత మేల్కో భవతను మలుచుకో డ్రగ్స్‌ను వదులుకో అనే నినాదంతో శనివారం మండలంలోని ప్రాతకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పంట నమోదును ఎడిఎ పరిశీలన

ప్రజాశక్తి - పాములపాడు

రైతులు రబీ పంట ఈక్రా బుకింగ్ కార్యక్రమాన్ని ఆత్మకూరు ఏడీఏ ఆంజనేయ శనివారం పరిశీలించారు. సూపర్ చెక్కు కింద ఇస్కాల లింగాల జూటూరు పాములపాడు మద్దూరు గ్రామాలలో పంట నమోదు వివరాలు తెలుసుకున్నారు. ఎర్రగుడులు గ్రామంలో మినుము పంటలో వచ్చు తెగులపై విత్తన శుద్ధి పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డి జిల్లా వనరుల కేంద్రం హేమలత రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మద్దిలేటి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎడిఎ

మహారాజశ్రీ డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

O.S.No. 550/2022

గంగిశెట్టి వెంకటసుబ్బయ్య .... వాది

V/s.

పోతూరు విజయ్ కుమార్,
S/o. హెచ్. గురుమూర్తి,
ఇంటి నెం. 28/63, మేడపైన,
1 టౌన్ పోలీస్ స్టేషన్ కర్నూలు సిటి, కర్నూలు జిల్లా.
... ప్రతివాది

దావా సమన్లు

పై నెంబరు దావాలోని వాది, ప్రతివాది అయిన మీ పై దావా ప్రాంసరి బాకీ రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావా వాయిదా 20-02-2023 వున్నది. పై తేదిన ఉదయం గం॥ 10:30 నిమిషాలకు మీరు గాని మీ తరపున వకీలు గారు గాని పై కోర్టు నందు హాజరు అయ్యి ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. లేని యెడల పై తెలిపిన కోర్టు వారు సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయుచున్నాము.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 20-02-2023

లక్ష్మిశెట్టి క్రిష్ణప్రసాద్
న్యాయవాది, డోన్,
నంద్యాల జిల్లా.
సెల్ : 99852 47737

ప్రతి ఇంటి వద్ద నీటి గుంతలు ఏర్పాటు చేసుకోవాలి : డిపిఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

ప్రతి ఇంటి వద్ద నీటి గుంతలు ఏర్పటు చేసుకోవాలని ఆత్మకూర్ డివిజన్ పంచాయతీ అధికారి కవిత ప్రజలకు సూచించారు. శనివారం మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సంరద్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలోని కాలనిలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఇంట నీటి గుంతలు ఏర్పటు చేసుకుంటే జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ 4 వేలు ప్రభుత్వం మంజురు చేస్తుందన్నారు. గ్రామంలోని నీటి సమస్యఉన్న ఎస్సీ కాలనిలో ఆమె పర్యటించారు. ఎస్సీ కాలనిలో నీటి సమస్య పరిష్కరానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నా రని సర్పంచు సుజాతను డిపిఒ అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి పుల్లయ్య , కార్యదర్శి సమతయశోదర, గ్రామస్తులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిపిఒ

ఘనంగా ఎక్కల దేవి చంద్రమౌళి పుట్టినరోజు

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే ఎక్కల దేవి ఐజయ్య కుమారుడు, ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి అత్యంత ముఖ్య అనుచరులు నందికొట్కూరు వైసిపి సీనియర్ నాయకులు ఎక్కల దేవి చంద్రమౌళి పుట్టినరోజు వేడుకలు శనివారం నందికొట్కూరు సాయిబాబా పేటలో వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణంలోని నిరాశ్రయుల ఆశ్రమంలో వృద్ధులకు, వితంతువులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిడుతూరు సింగిల్ విండో చైర్మన్ నాగ తులసి రెడ్డి, వైస్ ఎంపీపీ నబి రసూల్, మిడుతూరు మండలం వైసీపీ నాయకులు బన్నూరు పార్ధసారథి రెడ్డి, దామ గట్ల మాజీ సర్పంచ్ కష్ణ, కౌన్సిలర్ లాలు ప్రసాద్, జలకనూరు రవి, పుల్లయ్య, బైరెడ్డి శ్రీధర్ రెడ్డి, శైలజ, యేసు రత్నం, డాక్టర్ చంద్రశేఖర్, పగిడాల పేరుమల్ల బ్రదర్స్ మధు, సుధాకర్, లక్ష్మాపురం చంద్రమోహన్, పీఈటి నాగన్న, ఎర్రమల్ల సుధాకర్, దామ గట్ల హమాలి యూత్ రవికుమార్, నంద్యాల పార్లమెంటు ఎస్సీ సెల్ నెంబర్ నల్లమల్ల ఏసన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల వేగవంతం చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

జగనన్న కాలనిల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపిడిఒ వెంకటరమణ సిబ్బందికి ఆదేశించారు. శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పగిడ్యాల సచివాలయం 1,2,3 సిబ్బందితో , గ్రామ వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిడిఒ మాట్లాడారు. ఉగాది కంత గృహ నిర్మాణాలు పూర్తియ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని వేంపెంట జడ్పీహెచ్ హైస్కూల్ నందు విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఎంఈఓ భోజనాన్ని విద్యార్థులతో పాటు భోజనం చేసి రుచి చూశారు. శనివారం మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన, ఆహారాన్ని అందిస్తున్నారని ఎంఈఓ బాలాజీ నాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కొలనుభారతిలో భీష్మ ఏకాదశి వేడుకలు

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని కొలనుభారతి క్షేత్రంలో భీష్మ ఏకాదశి వేడుకలు శారదా పీఠాధిపతులు శివయోగేంద్ర సరస్వతి స్వామి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా కొలను భారతీ క్షేత్రాన్ని ప్రత్యేకంగా అలంకరిం చారు. సరస్వతి అమ్మవారి సన్నిధిలో పలువురు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలను చేయించారు. ఈ వేడుకలకు పలు ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

కాకినాడ సూపర్ లగ్జరీ బస్సు బోల్తా

- ఏడుగురికి గాయాలు

ప్రజాశక్తి - పాములపాడు

కర్నూల్ నుండి కాకినాడకు వెళ్లే సూపర్ లగ్జరీ బస్సు అదుపుతప్పి మండలంలోని జూటూరు గ్రామ సమీపంలో ఉన్న జగనన్న కాలనీ వద్ద బోల్తా పడింది. ఏడు మందికి గాయాలు కాగా 108 వాహనం ద్వారా ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

వివరాల మేరకు.. కర్నూల్ నుండి కాకినాడకు వెళ్తున్న సూపర్ లగ్జరీ బస్సు ముందర వెళుతున్న లారీని క్రాస్ చేసి టైంలో ముందర లారీ బ్రేక్ వేయడంతో వెనకాల వస్తున్న బస్సు డ్రైవర్ బ్రేక్ వేయడంతో ఒక్కసారిగా సైడ్‌కి లాగి బోల్తా పడింది. బస్సులో ప్రయాణిస్తున్న ఏడు మందికి గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి హెడ్ కానిస్టేబుల్ ఎర్రన్న చేరుకొని 108 వాహనం ద్వారా ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

విద్యార్థులకు వ్యాధుల పట్ల అవగాహన

ప్రజాశక్తి- పాములపాడు

మండల ప్రాథమిక పాఠశాల (స్పెషల్) విద్యార్థులకు వ్యాధుల పట్ల ఆయుర్వేద వైద్య అధికారిని వి కే యం లావణ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు చలి కాలము వేసవికాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యక్తిగత పరిశుభ్రత వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత, హెల్త్ సిబ్బంది మేకల రవి పాల్గొన్నారు.